★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు    RNI APTEL /2006/17980    Postal Regd.No. VSP-142/2012-2014

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక పక్షపత్రిక

CHRISTAVANAADU
Telugu Fortnightly, REGD. NEWS PAPER


POST BOX NO.2, OLD DAIRYFORM POST. ADRASHNAGAR,
VISAKHAPATNAM -530 040, ANDHRA PRADESH, INDIA. 9490266640, 9346960601.
christavanaadu1@yahoo.co.in, christavanaadu@gmail.com & y_kanakaraju1@yahoo.co.in

Published from VISAKHAPATNAM    సంపుటి : 7    సంచిక : 8 & 9    ఎడిటర్ : వై.కనకరాజు    2013 జనవరి 1-31    పేజీలు : 12    ₹ : 10


★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.
★ వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును ★ ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు.



అనుభవంకాదు కావాల్సింది...
'జ్ఞానం' కావాలి!
- స్వామి సుందర చైతన్య
హైద్రాబాద్



'వేషధారణ' అంటే లేనిది ఉన్నట్లు,
ఉన్నది లేనట్లు చూపించడం.
- రెవ.డా.జోసఫ్ కిషోర్
హైద్రాబాద్



'ఆశ' కేన్సర్ ఉన్నోడ్ని కూడా బ్రతికిస్తుంది.
'భయం' అల్సర్ ఉన్నోడ్ని కూడా
చంపేస్తుంది.
- అల్లు అర్జున్ (జులాయి చిత్రంలో)





## ★ ఈయన సర్వాధికారియైన దేవుడైయుండి నిరంతరము స్తోత్రార్హుడైయున్నాడు.

బైబిలు వాక్యాన్ని చదివారుగా. తండ్రియైన దేవుడు కనబడే కనబడని అనంత విశ్వానికి 'సర్వాధికారి'యనుట ఆస్తికులకు ఆమోదయోగ్యమే. మరి ఆ వాక్యమేమో ప్రభువైన యేసుక్రీస్తుని 'సర్వాధికారి'యైన దేవుడంటుంది. అంతేగాక ఆయన నిరంతరం స్తోత్రార్హుడనియు అంటుంది. వేటిపై యేసుక్రీస్తు 'సర్వాధికారి'? తెలుసుకుందాం!

8లో

## ఎందుకిలా? ...యాదృచ్ఛికమా? కాకతాళీయమా? లేక...?!



అలెగ్జాండర్ | యేసుక్రీస్తు | ఆదిశంకరుడు | వివేకానందుడు | ఎస్. రామనుజన్ | బ్రూస్ లీ

పై చిత్రాల్లో ఉన్నవారందరూ 30 నుంచి 39 ఏళ్ల లోపు మరణించినవారే! అది యాదృచ్ఛికమో? కాకతాళీయమో? లేక..? ఆలోచిస్తే ఒకింత ఆశ్చర్యమే. కానీ, ప్రపంచాన్ని తమ ప్రభావంతో కుదిపేశారు. ఎందరికో ఆదర్శప్రాయులయ్యారు. అయితే పైన ఇవ్వబడిన వారిలో యేసుక్రీస్తుదే ఓ ప్రత్యేక స్థానం. చరిత్రను తన పేరున 'క్రీస్తుపూర్వం' మరియు 'క్రీస్తుశకం'గా విభజించి వ్రాసుకొనేందుకు మూలమయ్యారు.. తద్వారా లోకాన ముఖ్యుడయ్యారు. 'శకపురుషుడు' అనిపించుకున్నారు. శకపురుషుడని లోకాన ఇంకెవ్వరినీ పిలిచేందుకు అవకాశమే లేదు. 'శకపురుషుడు' అన్నది అద్వితీయమైనది. అనగా అలా పిలిపించుకొనే అవకాశం లోకాంతం వరకు మరెవ్వరికీ ఇవ్వశక్యం గానిది. ఆయన శకంలో అనగా క్రీస్తుశకంలో 2013 సంవత్సరారంభమైంది. నూతన సంవత్సరంలో మనల్ని ప్రవేశింపజేసిన 'దేవునికి స్తోత్రము' చెల్లిస్తున్నాం. 'క్రైస్తవనాడు' పాఠకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెబుతున్నాం.


## మిస్టర్ క్లీన్ ముఖ్యమంత్రి... కూల్ కూల్‌గా...!



రాష్ట్రంలో విపత్కర పరిస్థితుల్లో ముఖ్యమంత్రి పదవి చేపట్టిన కిరణ్‌కుమార్ రెడ్డి పరిస్థితులను ఓ గాడిలో పెట్టుటలో సఫలులయ్యారు. గత రెండేండ్లలో ఎన్నో గడ్డు సమస్యలున్నా ధీటుగా ఎదుర్కొని నొప్పించక... తానొవ్వక అన్నట్లు పరిపాలన సాగిస్తున్న విధానం విమర్శకులను సైతం అవాక్కయ్యేట్లు చేసిందన్న భావన ప్రజల్లో ఉంది. ప్రతి పథకాన్ని ఓ క్రమంలో పెడుతూ ముందుకు సాగుతున్న విధానం ప్రజల్లోకి మరింత చేరాల్సిన అవసరముంది.

తెలుగులో కాస్త తడబడినా తెలుగు మహాసభలను జరిపించుటలో తడబడక తెలుగును విస్తృతపరచే దిశలో ఆయన తీసుకున్న నిర్ణయాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఆ నిర్ణయాలెంత వేగంగా అమలౌతాయా అని తెలుగువారు ఎదురు చూస్తున్నారు. అవి వెంటనే అమలవాలని కోరుతున్నారు.

## ఆరు పదుల వయస్సులోనూ ఆగక, అలుపెరుగక సాగే యాత్ర!



తెదేపాకు గడ్డు రోజులన్న ప్రచారం ముమ్మరంగా జరుగుతున్నప్పుడు పార్టీ అధినేత చంద్రబాబు తీసుకున్న నిర్ణయమే ఓ సంచలనం. అందుక్కారణం..? ఆరు పదులపైబడే ఆయన వయస్సే. ఎలా సాగుతుందో అన్న మీమాంశ అందర్లోను ఉంది. అందరి అంచనాలను తలక్రిందులు చేస్తూ ఆగక, అలుపెరుగక సాగుతున్న యాత్ర అధినేతకు, పార్టీకి ఎంతమేర మేలుచేయనుందో చూడాల్సిందే! 2013లో తెదేపాకు ఎలా ఉంటుందో... తెలంగాణపై చంద్రబాబు ఇచ్చిన లేఖ పార్టీపై ఏ విధమైన ప్రభావం చూపనుందోనన్న ఉత్కంఠ పార్టీలో సుస్పష్టం.


## మతాతీతులు 110 కోట్లా..?

ప్రపంచంలో ఏ మతాన్ని ఆచరించని వారు ప్రతి ఆరుగురిలో ఒకరు ఉన్నట్లు పీఈడబ్ల్యూ(ప్యూ) అధ్యయనంలో వెల్లడైంది. వీరి సంఖ్య 110కోట్లుగా ఉంది. క్రైస్తవ, ఇస్లాం మతస్థుల సంఖ్య తర్వాత వీరే మూడో అతిపెద్ద సమూహంగా ఉన్నారని పేర్కొంది. వీరి తర్వాత స్థానంలో హిందూమతం నిలిచింది. ప్రపంచవ్యాప్తంగా మొత్తం 100 కోట్లమంది హిందువులు ఉన్నారని ఆ అధ్యయనం తెలిపింది. వీరిలో 97 శాతం భారత్, నేపాల్, మారిషస్‌లలోనే నివసిస్తున్నట్లు వివరించింది. భిన్నమైన మతాలకు భారత్ నిలయంగా ఉందని వెల్లడించింది. 2010 నాటికి అందుబాటులో ఉన్న 2,500లకు పైగా జనాభా లెక్కలు, సర్వే నివేదికలను పరిశీలించిన అనంతరం పీఈడబ్ల్యూ ఈ నివేదిక రూపొందించిందట!

'క్రైస్తవనాడు' పేపరు సంచలనాత్మక యథార్థ రాతలతో రాష్ట్ర క్రైస్తవులను ఆలోచింపజేస్తూ 7వ సంవత్సరంలో ప్రవేశించి దిగ్విజయంగా నడుస్తోంది. అందుకు కారణమైన ఎడిటర్ కుటుంబానికి
నూతన సంవత్సర శుభాకాంక్షలు - రాష్ట్ర వ్యాప్త పాఠకులు.



## ఆగిన యాత్ర!



తెదేపాకు ధీటుగా అన్న కోసం షర్మిల చేపట్టిన యాత్ర అర్థంతరంగా ఆగింది. చికిత్సానంతరం తిరిగి సాగుతుందని వైకాపా అంటుంది. 2013 జగన్‌కు, పార్టీకి ఎలా ఉండనుందోనన్న గుబులు పార్టీలో అందర్లోను అంతర్లీనంగా ఉందన్నది విమర్శకుల విశ్లేషణ. ఏదేమైనా జగన్ కుటుంబం కోసం ప్రార్థించే క్రైస్తవులు అన్ని ప్రాంతాల్లోను ఉన్నారు. క్రైస్తవుల సంపూర్ణ మద్దతు వైకాపా కూడగట్టుకొంటే మేలు. క్రైస్తవుల ఓట్లు గెలుపోటములను ప్రభావితం చేసే స్థాయి రాష్ట్రవ్యాప్తంగా ఉందన్న విశ్లేషకుల మాట అన్ని పార్టీలను ఆలోచింపజేయాలి. ఎన్నికలకు ఇంకా ఏడాది ఉండగానే క్రైస్తవుల ఓట్లను రాబట్టుకొనేందుకు తగ్గ ప్రణాళికల్లో పార్టీలన్నీ ఉన్నట్లు క్రైస్తవనాయకులకు విశ్వసనీయ సమాచారముంది. అలాగే క్రైస్తవుల్లో కూడా రాజకీయనాయకులుగా పోటీ చేయాలన్న కుతూహలం అన్ని ప్రాంతాల్లోను కనపడుతుంది.

సువార్త , బాప్తిస్మాలకు ప్రాధాన్యం! : బిషప్ ఎం. మోహన్‌రావు
ముప్పిడి వారి వెడ్డింగ్ రిసెప్షన్
సినీ నటుడు సునీల్ ముఖ్య అతిథిగా క్రిస్మస్ ఆరాధన
రివైవల్ మహోత్సవాలు — 2

'యేసు నీతో ప్రతిరోజు'
అడుక్కుతినడమే పరిచర్యా?!
సిటి డిసిడబ్ల్యూఎ క్రిస్మస్ సంబరాలు — 4

తెలుగు వారికి రెండు రాష్ట్రాలు?!
తెలుసుకుందాం! — 5

భర్త భార్యను విడచి... భార్య భర్తను విడచి..! — 6

నోరు జారి...
'ఎవర్నీ' విడువం... వదలం! — 7

దేవుని సేవ నిమిత్తం ఖర్చుపెడితే అప్పులపాలౌతారా? — 8

'అప్‌హోల్డ్' స్వచ్ఛంద సేవా సంస్థ దశమ వార్షికోత్సవ వేడుక!
వీరూ దుర్బోధకులేనా... పరిచర్యా మోసకరమేనా?!
దేవుడు నిన్ను దీవించును గాక! — 9

'హాపీ' న్యాయరా! 'హ్యాపీ' అంటే?!
దేవుని ప్రేమ మనలో...?!
యువత దేవునికి పనివారా? లేక బోధకులకా? — 10

దార్శనికులు రెవ.డా. ఎం. పీటర్సన్ లూక్స్ జ్ఞాపకార్థ కూటమి — 11

విశాఖలో... 'ఉజ్జీవం' సభలు — 4







పాస్టర్ ప్రవీణ్



సిస్టర్ షారోన్

లోకోక్తులు : ➤ విలువైన వస్తువులు విలువైన వారివద్ద ఉంటే దానికి మరింత విలువ పెరుగుతుంది. - వివేకానందుడు

➤ తెలివిగలవారు ఎప్పుడూ ఇతరుల వైఫల్యాలనుంచే విజయాన్ని పొందుతారు. - నెపోలియన్

★ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము




సిమ్స్ ప్లాటినమ్ బాప్టిస్ట్ చర్చ్‌లో ఆదివారం ఆరాధనలో అద్భుతంగా ప్రసంగించిన శ్రీమతి ఆశాజాన్





క్రైస్ట్ కేర్ & క్యూర్ మినిస్ట్రీస్

బిషప్ ఎం. మోహన్ రావు గార్కి

పుట్టినరోజు శుభాకాంక్షలు

21-01-2013

- విశాఖజిల్లా క్రైస్తవ నాయకులు, కాపర్లు మరియు సంఘ విశ్వాసులు



## సువార్త , బాప్తిస్మాలకు ప్రాధాన్యం! : బిషప్ ఎం. మోహన్‌రావు



పరిచర్యలో సువార్త చేయుట తద్వారా ఆత్మలను రక్షించి వారికి బాప్తిస్మమిచ్చుటే ప్రాధాన్యమని విశాఖలో గల క్రైస్ట్ కేర్ & క్యూర్ మినిస్ట్రీస్ అధినేత బిషప్ ఎం. మోహన్‌రావు కరాఖండిగా చెబుతుంటారు. ప్రతి దానికి దేవుడు లెక్క అడుగుతారని అది గమనించి సేవ చేయాలని ఆయన పదే పదే కాపర్లతో హెచ్చరికగా అంటుంటారు. ప్రతినెల ఏదో ఓ ప్రాంతానికి వెళ్లి సువార్త పరిచర్య చేస్తారని అలాగే బాప్తిస్మాలు ఇస్తుంటారని ఆయన్నెరిగినవారు ఆయన గూర్చి చెబుతుంటారు. ప్రతి సంవత్సరం ఆయన పుట్టినరోజున కూడా సువార్త పరిచర్య తప్పక చేస్తారన్నది ఆయన్నెరిగినవారిచ్చే సాక్ష్యం. బిషప్ ఎం. మోహన్‌రావు పరిచర్యల్లో వారి శ్రీమతి ఎంతో సహకారులుగా ఉండుట ఆయన పరిచర్యకు మరింత బలమని చెబుతుంటారు.





## తూ.గో.జిల్లా బిక్కవోలులో... ముప్పిడి వారి వెడ్డింగ్ రిసెప్షన్

తూ.గో.జిల్లా బిక్కవోలులో గల స్కిన్నర్స్ గార్డెన్ చర్చ్ ఆఫ్ క్రైస్ట్ డైరెక్టర్ ముప్పిడి సామ్యూల్‌రాజు కుమారుని వివాహ రిసెప్షన్ జరిగింది. స్థానిక నాయకులతోబాటు విశాఖ, విజయనగర, శ్రీకాకుళం జిల్లాలనుంచి ప్రముఖులు హాజరై వధూవరులకు శుభాకాంక్షలు అందించారు. వివాహ సందేశమిచ్చేందుకు హైద్రాబాద్‌నుంచి బ్రదర్ ఎస్. లాజరస్, ద్రాక్షారామం నుంచి బ్రదర్ టి.జె. ప్రసన్న విజయకుమార్‌లు వచ్చారు. కాకినాడ క్రీస్తు సంఘ డైరెక్టర్ జాషువా గూటం అనారోగ్య కారణంగా సందేశమి చ్చేందుకు రాలేకపోయారు. వారి శ్రీమతి, కోడలు వచ్చారు. డైరెక్టర్ సామ్యూల్ రాజు, వారి కుమారులు బ్రదర్ జాన్‌డీన్, బ్రదర్ విజయకుమార్, అల్లుడైన బ్రదర్ జి. వంశీభూషణంలు ఏర్పాట్లను పర్యవేక్షించారు. అతిధులందరూ తగు రీతిన సత్కరించబడ్డారు.



స్కినర్స్ గార్డెన్ డైరెక్టర్ ముప్పిడి సామ్యూల్ రాజ్ దంపతులతో వారి కుటుంబం



నూతన వధూవరులు జేమ్స్‌పాల్, సుమ రంజని



సందేశము, శుభాకాంక్షలు చెప్పేందుకు వచ్చిన ప్రముఖులు




## సినీ నటుడు సునీల్ ముఖ్య అతిథిగా క్రిస్మస్ ఆరాధన

సియోను ప్రార్థనామందిరం కాపరి శివశంకర్ లాజరస్ క్రిస్మస్ ఆరాధనను సినీ నటుడు సునీల్ ముఖ్య అతిథిగా జరిపారు. సంఘస్తులు, స్నేహితులు, ఇతరులు కార్యక్రమంలో పాల్గొని ప్రభువును గూర్చి విన్నారు.సినీ నటుడు సునీల్ మాట్లాడుతూ క్రిస్మస్ సంతోషం అందర్లోనూ వెల్లివిరియాలని ఆకాంక్షించారు. తాను సినిమా షూటింగ్ నిమిత్తం విశాఖ వచ్చి ఆరాధనలో పాల్గొనుట ఎంతో సంతోషానిచ్చిందని చెప్పారు. అలాగే పాస్టర్ శివశంకర్ లాజరస్ చూపుతున్న ప్రేమనుబట్టి ఇకపై కూడా ఆహ్వానిస్తే ఈ మందిరానికి తప్పక వస్తానని చెప్పారు. తదనంతరం పాస్టర్ శివశంకర్ లాజరస్ దంపతులు విశ్వాసులకు నాణ్యత గల దుప్పట్లను సునీల్ చేతులమీదుగా పంపిణీ చేసారు. క్రిస్మస్ కేక్ కటింగ్ తరువాత వచ్చినవారందరికీ ప్రత్యేక కేకులు ఇచ్చారు. పాస్టర్ శివశంకర్ లాజరస్ సునీల్‌తోబాటు సంఘస్తులకొరకు ప్రార్ధనచేసి ఆశీర్వాదంతో నాటి కార్యక్రమాన్ని ముగించారు.



సినీ నటుడు సునీల్‌తో పాస్టర్ శివశంకర్ లాజరస్ దంపతులు




ప్రసంగిస్తున్న డా.పి.జె. స్టీఫెన్‌పాల్ , వేదికపై కూర్చున్నవారిలో మాజీ కార్పొరేటర్ కె.వెంగళరావు, పాస్టర్ పరమానందం తదితరులున్నారు

**విశాఖపట్నం:** డా.పి.జె. స్టీఫెన్‌పాల్ ముఖ్య ప్రసంగీకునిగా స్థానిక గురజాడ కళాక్షేత్రంలో 'రివైవల్ మహోత్సవాలు' జనవరి 9 నుండి 11 వరకు జరిపారు. ఈ సభల్లో విశాఖలో క్రైస్తవ ప్రముఖులు, కాపర్లు, విశ్వాసులు పాల్గొన్నారు. క్రైస్తవులకు ఎంతో సహకారంగా ఉంటారని పేరొందిన మాజి కార్పోరేటర్ కోల్లాబత్తుల వెంగళరావు, పాస్టర్ పరమానందం వేదికనలంకరించారు. ఈ సభల్లో ప్రార్ధనా తైలాలు, క్యాలండర్లు అందుబాటు రేట్లలో ఉంచారు. పోస్టర్లు ఉచితంగా పంపిణీ చేసారు.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
సంపుటి : 7 సంచిక : 8 & 9 2013 జనవరి 1-31

# ఆలోచన... ఆచరణలో!



ఆలోచన చేయనిదే ఆచరణ సాధ్యంకాదు. ఆచరణ అందరికి స్ఫూర్తి నివ్వాలంటే ఆలోచనలు అద్వితీయాలవాలి. అట్టివే ప్రపంచాన్ని వెలుగులతో నింపుతాయి. తద్వారా జీవితాల్లో వెలుగునిస్తాయి. దేవుడు మన నుంచి కోరేదీ అదే! బైబిలును ఆదివారం పుస్తకంలా భావించే వారెట్టి పరిస్థితుల్లోను తమ బ్రతుకుల్లో ఆ వెలుగును ఇతరులకు చూపలేరు. బైబిల్లోనున్న నిగూఢమైన సంగతులను వారెట్టి పరిస్థితుల్లోను గ్రహించలేరు. అందుక్కారణం.. బైబిల్‌ను ప్రతి దినం చదివి ధ్యానించాలన్న సంగతిని వారు విస్మరించుటయే. విశ్వాధినేతల్ని అనగా మనందరి తండ్రియైన దేవుని, ఆయన కుమారుడు మరియు మన ప్రభువైన యేసుక్రీస్తును గురించి బైబిల్ సుళువుగా తెలుపుతుంది. అట్టి బైబిల్‌కు సృష్టిని గురించి తెలుపుటన్నది అత్యల్పమైన సంగతి. అంతేగాక అద్భుతసృష్టి నిర్మాణానికి కారకులము మనమేననీ తెలుపుతుంది. బైబిల్ చేతపట్టుకు తిరిగే వారే ఈ సంగతి తెలుసుకోకుంటే ఇక ఇతరులకేం తెలియజేయగలరు? ఆలోచించాలి! బైబిల్లో వ్రాయబడినవి అసామాన్య సంగతులు. సామాన్యంగా ఆలోచిస్తూ, దేవునికి ప్రార్థనంటూ ప్రొద్దున్న లేచినప్పట్నుంచి రాత్రి పడుకొనే వరకు 'అడుక్కునే' వారికవి అర్థంగావు. బైబిలును చదివి గ్రహించాలి. ధ్యానం చేస్తూండాలి. అట్టివారే వాటిని తమ బ్రతుకుల్లో ఆచరణలో చూపగలరు. దాని ద్వారా దినదినం తము వెలిగింపబడుతూ ఆ వెలుగును లోకానికి ప్రసరింపజేయగలరు. అందుకే 'మీరు లోకానికి వెలుగైయున్నారని' ప్రభువు మనల్ని గురించి అన్నారన్నది 'ఎరుగుట' హృదయానందకరం. ఆలోచనలెలా ఉన్నాయో బ్రతుకులూ అలానే ఉంటాయన్నది గుర్తుంచుకోవాలి. సత్యమును సుళువుగా తెలిపే గ్రంథమైన బైబిల్ ద్వారా దేవుని, ఆయన కుమారుని గురించి చదివి గ్రహించి ధ్యానిస్తూ ఆచరణలో చూపే భాగ్యాన్ని మనకిచ్చిన 'దేవునికి స్తోత్రము' చెబుతున్నా!

వై.కె.

★ "ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము.... మా కొరకు ప్రార్థించుడి"

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి వై.కె.రాజు, వై.ఎల్. రవిరాజుల రచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్స్ సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతంతా దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమేనని తెలియజేప్పుటకు చేయు ప్రయత్నమే ఈ "దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్దేశము.



బ్రదర్ వై.ఎల్. రవిరాజు
(ఎడిటర్ పెద్ద కుమారుడు)

## ఓ వివరణ...

ఈ శీర్షిక కేవలం దేవుని జ్ఞానంలో ఉన్న ఔనత్యాన్ని తెలియజేయడమే. అంతేగాని సైన్స్‌ను తప్పుపట్టుటకు కాదని గ్రహించాలి. మేము వ్రాసిన వాటిలో సైన్స్‌ను తప్పు పట్టినట్లుగాని, తిట్టినట్లుగాని చూపించలేరు. ఎందుకంటే సైన్స్‌కి ఆధారం దేవుడే కాబట్టి. సైన్సును తిడితే దేవుని పరోక్షంగా తిట్టినట్లే. దేవుడే లేకపోతే ఈ సృష్టిలేదు, ఈ సైన్సూ లేదు. దేవుడు తన గ్రంథమైన బైబిల్లో గల మాటలు బలబడుటకే మనుష్యులలో అనేక సందేహాలను పుట్టించుట, వాటికై అన్వేషించుట తద్వారా లోకానికి తెలియజేయుట జరుగుతున్నాయి. ఇది ఎప్పటికీ జరుగుతూనే ఉంటుంది. వాటినే మేము దేవుడు తన గ్రంథంలో ఎప్పుడో వ్రాయించారని ప్రచురించి దేవునికి మహిమ కలిగించే వ్రాతలు వ్రాస్తున్నాం. అంతేగాని ఎవరినీ ఎప్పుడు తప్పు పట్టలేదు. కొంతమంది ఇది గ్రహించక మేమేదో తప్పుపడుతున్నామన్న భ్రమలో ఉన్నారు. అది వారి అవగాహనా రాహిత్యవే. ఏదీ పూర్తిగా తెలుసుకోకుండా మాట్లాడుట సబబు కాదు. ఈ చిన్న విషయమే అర్థంకాని వీరికి దేవుని జ్ఞాన గ్రంథమైన బైబిల్ ఎలా అర్థమౌతుంది? ఒకసారి ఆలోచించాలి. వీరిని కూడా నేను తప్పుపట్టుట లేదు. ఆలోచించమని కోరుతున్నానంతే. ఏ సందేహమైనా ఆలోచిస్తే సుళువుగానే అర్థమౌతుంది. ఆసాంతం ఆలోచించకే ఈ సమస్య. వారికి అర్థంకాలేదని మీరెలా చెప్పగలరని అనుకుంటున్నారా? ఈ చిన్న వివరణ ఇస్తున్నా చదవండి...

ఈ శీర్షికలో 'బైబిల్ దేవుని మాట × సైన్స్ శాస్త్రజ్ఞుల మాట' అని ఉంది. '×' సింబల్ పెట్టుటవల్ల బైబిల్, సైన్స్ పోటీ పడుతున్నట్లు తద్వారా ఒకదాన్నొక్కటి వ్యతిరేకిస్తున్నట్లు అన్పిస్తుంది కదాయని కొందరంటున్నారు. ఇంకోలా చెప్పుకోవాలంటే మీరు సైన్స్‌ను తప్పు పడుతున్నారు. ఇది వారి వాదన. దానికి నా వివరణ కాస్త చదవండి.

ఏదైనా ఒక పదాన్ని వ్రాసి దానిని '×'తో కొట్టేస్తే ఆ పదం తప్పని అర్థం. అదే '×' ని రెండు పదాల మధ్యన పెడితే 'వెర్సెస్' **(Vs)** అని అర్థమిస్తుంది. ఉదాహరణకు ఇండియా × పాకిస్థాన్ అని ఉంది. దీనర్థం ఇండియాకు పాకిస్థాన్‌కు పోటీ అనేకదా. ఆ పోటీలో ఏదో ఒకటి గెలుస్తుంది. ఇప్పుడు అర్థమైందా? ఆ గుర్తు పక్కనుంటే ఏమర్థమొస్తుందో. అలాగే సైన్స్ ప్రతిపాదించిన అనేక సంగతులు బైబిల్‌కు భిన్నంగా ఉన్నాయి. వాటిని ఎందరో నమ్మారు. కొన్నిటిని చాలాకాలంపాటు నమ్మారు. అందుకు సంబంధించిన విషయాలు బైబిల్లో మార్పు చెందలేదుగాని చాలా కాలంపాటు నమ్మబడిన సైన్స్ ప్రతిపాదనలే తప్పని రుజువగుట మనకు తెలిసిందే.

ఈ చిన్న విషయం కూడా గ్రహించుకోలేని వారు నేడు గొప్ప బోధకుల పేరట చలామణి అయిపోతున్నారు. విదేశీ సొమ్ములతో విలాసాలు వెలగబెడుతున్నారు. బెంగళూరు తదితర పెద్ద నగరాల్లో నివాసాలేర్పరచుకొంటున్నారు. విదేశీ సొమ్ములతో ఏర్పడిన సంస్థలలో జీతగాళ్లకుమల్లే పనిచేస్తూ దోచేసుకుంటున్నారు. నీళ్లకోసం బోర్లు వేస్తామని దండోరా వేసుకుంటున్నారు. అటువంటివారు బోధించేది ఏంటి? యేసుక్రీస్తు ఆనాడు బోధ చేస్తే ఆశ్చర్యపోయినట్లు బైబిల్లో వ్రాయబడింది. మరి నేడు అట్టి బోధలు చేస్తున్న అనేకమంది బోధకుల బోధకు ఎందరు ఆశ్చర్యపడుతున్నారు? ఆశ్చర్యపడకపోగా నవ్వుకుంటున్నారు. మనం చేసే బోధలకు వచ్చే స్పందనను చూచి దేవుడు గర్వంగా నవ్వుకోవాలేగాని, ఆ మాటలకు ప్రజలు హేళనగా నవ్వుకోరాదు. క్రీస్తునందు సహోదరుడిగా చెబుతున్నా. ఎందుకంటే చెప్పే భాగ్యం దేవుడు నాకిచ్చారు కాబట్టి! వినుట వినకపోవుట మీ ఇష్టానికే వదిలేస్తున్నా!! వింటే మిమ్మల్నిబట్టి మరోసారి 'దేవునికి స్తోత్రము' చెల్లిస్తున్నా.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్, వై.ఎల్. రవిరాజు, 9393121588, 9985656511

**Head Office :** 16-461, J.B Nagar, Sector - 5, Arilova, Visakhapatnam - 530 040
Andhra Pradesh, India. **9490266640, 9346960601**
christavanaadu1@yahoo.co.in,christavanaadu@gmail.com / y_kanakaraju1@yahoo.co.in

**గమనిక :** మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు . అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును

క్రైస్తవనాడులో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

**ఎందుకు?!:** 'క్రైస్తవనాడు'లో హైందవపండితులు, ఇతరులు, సినిమావాళ్లు చెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆయా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు, సంగతులను అనేకం బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయాల సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు ఇంత ఘనతిచ్చారు దేవుడు! అందుకు 'దేవునికి స్తోత్రము'.

**CHRISTAVANAADU ON LINE A/C** | *Current Account No.* **: 13 96 111 00 00 00 52**
**Andhra Bank,** 1396 - Adarsh Nagar Branch,
Visakha-530 040. **IFSC Code : ANDB0001396**

సం॥ చందా ₹**200**. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9490266640, 9346960601 నంబర్లకు ఫోన్ చేయండి.




## చాకిరేవు

-ఎడిటర్

# వ్యక్తి ఆరాధన

నేడు అనేక సంఘాల్లోను, విశ్వాసుల్లోను తండ్రియైన దేవునిని, కుమారుడైన యేసుక్రీస్తును ఆరాధించువారు తగ్గుతున్నట్లు చూడగలం. అలా అన్నందుకు కోపగించకండి. ఆ మాట సత్యదూరం కాదు. తమను నడిపే కాపర్లు లేక సువార్తికులు పేరేదైతేనేం వారిని ఆరాధించువారే ఎక్కువై పోతున్నారు. దేవునిని, యేసును ఎవరేమని విమర్శించినా వీరు పెద్దగా చలించరు. అదే వారిని నడిపే నాయకున్ని ఏమైనా అన్నారో ఇక అంతే సంగతులు! అన్న వారిపై అంతెత్తున లేస్తారు. అందులో నిజమెంత అన్న ఆలోచన కూడా రాదు వీరికి. వీరి హృదయం నిండా ఆయా నాయకులు, కాపర్లే నిండి ఉంటారన్నది సత్యదూరం కాదు. అందువల్ల అట్టివారి హృదయాల్లో ఇక యేసుకు చోటెక్కడ? ఆలోచించాలి! పోనీ వీరి నాయకులేమైనా వీరిని బ్రతుకునంత కాలం వీరిని కాపాడగలరా? నడపగలరా? అలా నడపాలంటే వారు, వీరూ బ్రతుకుండాలిగా?! మరణం వరకు అలా వారు కలిసి జీవించుట అసాధ్యం! అదే మన సాంగత్యం జీవం గల దేవునితోనైతే.. ఆలోచించండి! దేవుడు ఎప్పుడూ అందర్నీ కాపాడగలరు కదా. మన జీవితం ముగిసేవరకు ఆయన కాపాడగలరు. మరణాంతరం కూడా ఆయన మన ఆత్మను రక్షించగలరన్న లేఖనాలే మనకెంతో ఆదరణ.. కాదంటారా? ఆలోచించండి. ఎంత గొప్పవారైనా మనల్ని ఈ లోకాన నడిపే వారు ఒకర్ని ఒకరు ఎడబాయక తప్పదు. దేవుడెన్నడు ఎడబాయడు. లోకాన నేడు అనేకులు ఆరాధించే వారి నాయకులు లేక కాపర్ల దగ్గరే కడవరకూ వారు ఉండగలరన్న గ్యారంటీ కూడా లేదు. ఏ మాత్రం తేడా వచ్చినా వారి మధ్యన విభేధాలు వచ్చి వీడుట ఖాయం. నాయకత్వ మార్పు అప్పుడు తప్పదు. ఈ లోకాన ఎలా ఉన్నా, ఎవరి చెంత ఉన్నా బైబిల్లో గల లేఖనాలను ఎరుగుతూ అందరూ బలపడాల్సిందే. 'తండ్రియైన దేవుడు, కుమారుడైన యేసుక్రీస్తు వారే మన హృదయంలో నిండాలి. తద్వారా మన బ్రతుకులు పండాలి'. మీలో అనేకులు ఇప్పటికే అటువంటి వ్యక్తి ఆరాధనల్లో కొట్టుమిట్టాడుతుండవచ్చు. మీరట్టివారైతే దయచేసి అట్టి వ్యక్తి ఆరాధనను వీడండి. దేవుని శక్తినే ఆశ్రయించండి. అపుడు చూడండి ఈ లోకంలో మీ బ్రతుకులెంత విస్తరింపబడతాయో. స్వతంత్రులై దేవుని దయతో బహుగా విస్తరింపబడాలంటే.. మీరు సొంతంగా సేవలో ఫలిచాలంటే.. లేక లోకంలో ఫలించాలన్నా తగు సహాయం దేవుడే చేయగలరు. వ్యక్తులపై అభిమానం చూపండి. దురభిమానం కూడదని తెలుసుకోండి. సద్విమర్శలు చేయువారిని బట్టి సరిచేసుకోండి. మరోసారి చెప్తున్నా.. మీ నాయకులపై అభిమానం పెంచుకుంటే పర్వాలేదు. ఆ అభిమానంతో మీ బ్రతుకులను క్రీస్తుకు దూరం చేసుకోకండి సుమా! ఒకవేళ ఆ నాయకులు మిమ్మల్ని దూరం పెడితే లేక ఆ నాయకులు చనిపోతే... మీ పరిస్థితేంటి? ఒకసారి ఆలోచించండి. ఎల్లప్పుడూ జీవించే దేవునినే మీ హృదయంలోనూ, ఆలోచనల్లోనూ, ఆచరణలోనూ ఉంచుకోండి. వ్యక్తుల్ని ఆరాధించువారు దేవునిలో రాను రాను ఎదుగుదలను కోల్పోతారు. తుదకు భ్రష్టులైపోయేందుకూ ఆస్కారముందని గ్రహించండి. మీరలా ఉంటే ఇప్పటి నుండైనా మారండి. మార్పు దేవుని కిష్టం. అట్టి వారిని తదుపరి దినాల్లో బహుగా ఫలించునట్లు దేవుడు చేయ సమర్థుడు. అట్టి దేవున్నే మనం అనుదినం బైబిలు ద్వారా ఎరుగుతున్నాం. ఎరిగిన దేవున్ని, ఆయన కుమారుడైన యేసుక్రీస్తు వారిని కలిగుండాలి. ఆ విషయం మన బ్రతుకుల్లో ఇతరులకు స్పష్టంగా కన్పడాలి.

## అవునా? కాదా?

# అడుక్కుతినడమే పరిచర్యా?!

విదేశీయుల్ని మోసాలు చేస్తూ అడుక్కు తినడం, ఆ ముష్టి సొమ్ముతో తాము అంతకు ముందు ఎరుగని సూట్లు, బూట్లు, ఇంట్లో విలాస వస్తువులు, వాహనాలు, స్థలాలు, పొలాలు కొనుక్కుని తిరగడమే పరిచర్యా?

ఇలాంటి పరిచర్యలు(?) వెలగబెట్టే వారెందరో ఉన్నారు.

మరి, పరిచర్యంటే...?!

సేవ చేస్తామని స్వదేశీ విదేశీయులిచ్చినదాంతో వీలున్నంత మందికి 'సంపూర్ణ సహకారమందించాలి'.

అందు తన మన బేధాలుండరాదు. 'నాడు' క్రైస్తవులు ఆలాగుననే చేసారు. మరి నేడు?! అలా చేసే వారే క్రీస్తుకు శిష్యులు. అలా చేయనివారందరూ... మోసగాళ్లు, దొంగలు, దోచుకొనువారు! అట్టివారు లోకాన కడకు దౌర్భాగ్యులై చెడి'పోతున్నారు'! అట్టి వారికి తలెత్తుకుని జవాబు ఇచ్చే స్థితే ఉండదు. అందుకే ఎవరినీ కలవరు. మన:పూర్వకంగా మాట్లాడనూ లేరు. ఓ రకంగా చెప్పాలంటే ఎవరికీ 'చిక్కరు... దొరకరు'! అపాయింట్‌మెంట్ లేనిదే కలవరని వారి 'చెంచాలు' చెబుతుంటారు. అట్టివారికి 'నరకం' అడక్కున్నా అపాయింట్‌మెంట్ ఇస్తుందని బైబిల్లో దేవుని మనస్సెరిగి సేవ చేస్తున్న వారంటుంటారు.

విజయనగరంలో...

# సిటి డిసిడబ్ల్యూఎ క్రిస్మస్ సంబరాలు







***గురజాడ కళాభారతి, విజయనగరం :*** సిమ్స్ ప్లాటినం బాప్టిస్ట్ చర్చ్ సంఘంవారు, డిసిడబ్ల్యూఎ వారు స్థానిక గురజాడ కళాభారతిలో 'క్రిస్మస్ సంబరాలు' జరిపారు. ముఖ్య ప్రసంగానికి పలాస ప్రాంతానికి చెందిన రెవ. డియస్‌వియస్ కుమార్ వచ్చారు.స్థానిక కాపర్లు, విశ్వాసులు పాల్గొని క్రిస్మస్ ఆనందాన్ని అనుభవించామని చెప్పుకున్నారు. ఇటువంటి కార్యక్రమాలు సఫలీకృతం చేయుటలో సిమ్స్ సంఘ సెక్రటరీ 'సంఘమిత్ర' డా. ఆర్.ఎస్.జాన్ సమర్థులేయని వారు కితాబిచ్చారు.

విశాఖలో...

# 'యేసు నీతో ప్రతిరోజు'

***విశాఖపట్నం, డిసెంబర్ 16 :*** ' వైజాగ్ మిరకిల్ క్రిస్మస్.. యేసు నీతో ప్రతిరోజు' పేరున బ్రదర్ సామ్యూల్ కర్మోజి స్థానిక గురజాడ కళాక్షేత్రంలో ఒకరోజు సభ ఏర్పాటు చేసారు. ఈ సభల్లో విశ్వాసులకు ఆరు లీఫ్‌ల కేలండర్లను ఉచితంగా పంపిణీ చేసారు. ప్రార్థనా తైలాన్ని విశ్వాసులకు అందుబాటు ధరల్లో ఇచ్చారు. స్థానిక క్రైస్తవనాయకులు, కాపర్లు మరియు విశ్వాసులు పాల్గొన్నారు.





### ఓ కాపరీ! నీవు వ్యవసాయకునివా? లేక వ్యాపారస్థునివా? : పాస్టర్ ప్రభుకుమార్

నా తండ్రి వ్యవసాయకుడు నాలో ఫలించని ప్రతీ తీగెను ఆయన తీసి పారవేయును యోహాను 15:1. వ్యవసాయము ఒక నిముషములోనిగాని, ఒక దినములో గాని చేసి ముగించేది కాదు. దానికి కష్టము సమయము కావాలి. మీటింగ్స్‌కు ఎంత ఇస్తావు? ఎంతమందిని తెస్తావు? అంటూ కలెక్షన్ కింగులతో మీటింగ్స్ పెట్టి డబ్బు దండుకొనుట వ్యాపారమా? వ్యవసాయమా? ఆలోచించాలి. అట్టివారు చేస్తున్నది దేవుని తోటలో వ్యవసాయం కాదు లోకంలో వ్యాపారం. వ్యవసాయమంటే కష్టపడి చెమటోర్చి, విత్తనం వేసి, నీరుకట్టి కలుపుతీసి కన్నీటితో పంటను కోసి ఆ పంటను ఇంటికి తెచ్చుట. ఇదే ఇంత కష్టమైతే మరి దేవునికోసం చేసే వ్యవసాయం ఇంకెంత కష్టమోగదా! (మరికొంత వచ్చే పేపర్లో..)

# తెలుగు వారికి రెండు రాష్ట్రాలు?!

**రా**ష్ట్ర విభజనకు సంబంధించిన చర్చలు మొదలైనప్పట్నుంచి ప్రజల్లో అయోమయం లేకున్నా నాయకుల్లో ఉందన్నది సుస్పష్టం. హిందీ మాట్లాడే వారికి ఒకే రాష్ట్రం లేదు. చాలా ఉన్నాయి. తెలుగు మాట్లాడే వారికి రెండు రాష్ట్రాలుంటే తప్పేంటి? అన్న ప్రశ్న ఉంది. మన రాష్ట్రం రెండుగా విడితే ప్రజలకే నష్టమూ లేదు. నష్టమల్లా వ్యాపారం చేస్తున్న రాజకీయ నాయకులకే అంటున్నారు విశ్లేషకులు. 'హైద్రాబాద్' అనూహ్యంగా అభివృద్ధికి నోచుకుంది. అందుక్కారణం అక్కడే పరిపాలన.. నాయకులు... కాంట్రాక్టర్లు... రాష్ట్రాన్ని శాసించే వారూ ఉన్నారు. వారిలో 'అక్కడికి' ఇతర జిల్లాల నుంచి చేరిన వారే ఎక్కువ శాతమున్నారు. అందు క్రైస్తవనాయకులూ ఉన్నారు. ఆధ్యాత్మిక, వ్యాపార వర్గాలేగాక రాజకీయ వర్గాలకు కేంద్ర బిందువైంది హైద్రాబాద్ అనుట సత్యదూరం కాదు. హైద్రాబాద్ రాజధాని నరగమైంది కాబట్టే అంతటి అభివృద్ధి జరిగింది.. జరుగుతూనే ఉంది.

రాష్ట్రంలో ఇతర జిల్లాల పట్టణాల నాయకులు ధనాభివృద్ధి చెందిన తర్వాత ప్రతి వారి చూపు పరిపాలనకు కేంద్రమైన హైద్రాబాద్ వైపు మరలింది. తద్వారా ఆయా జిల్లాలు, పట్టనాలు సామాన్యంగా జరిగే అభివృద్ధినే నోచుకుంటున్నాయి గాని అనూహ్య అభివృద్ధికి ఆస్కారం లేకుండా పోయింది. 'విశ్వంలో కృష్ణం బిలం తన దగ్గర్లో ఉన్న నక్షత్రాలను ఎలా ఆకర్షిస్తూ మింగేస్తూందో, అలానే హైద్రాబాద్ కూడా ఇతర పట్టణాల్లోనున్న ప్రసిద్ధులను ఆకర్షించి ఆయా పట్టణాలను ఎదగనీయట్లేదంటున్నారు కొందరు విశ్లేషకులు. రెండు రాష్ట్రాలుగా మనం వీడితే మిగతా పట్టణాలు అభివృద్ధి పథంలో దూసుకెళ్తాయనుట ఖాయం.కానీ అందుకు బంజారా, జూబ్లీ హిల్స్ తదితర ఖరీదైన ప్రాంతాల్లో స్థిర నివాసాలేర్పరచుకున్నవారికి బాధే మరి. వారిటు రాలేరు, అటు వారిని తెలంగాణ వాదులు తగిలేస్తారేమోనన్న భయం వెంటాడుతుంది.

రాష్ట్రంలో మొదట్నుంచీ పేరెన్నికగన్న పట్టణాలు ఇక అభివృద్ధి అయ్యేదెప్పుడు? ఆయా పట్టణాల్లో ప్రస్తుతమున్న ప్రముఖులు, కాబోయే ప్రముఖుల చూపూ హైద్రాబాద్ వైపే ఉంది. ఇక ఆ పట్టణాలెలా 'అనూహ్య' అభివృద్ధికి నోచుకుంటాయి? ఆలోచించాలి.ఇక కొందరైతే తెలంగాణవారు మనకు నీళ్లు ఇవ్వరంటున్నారు. రాష్ట్రాలుగా విభజించినప్పుడు కేంద్ర ప్రభుత్వం ఆ మాత్రం ఆలోచించదా? తప్పక ఆలోచిస్తుంది. అయినా నీళ్లు ఇవ్వకపోడానికి నదులేమైనా తెలంగాణలో పుట్టాయా? ఇతర రాష్ట్రాల నుంచే కదా గోదావరి, కృష్ణ తదితర ప్రముఖ నదులు మన రాష్ట్రానికి వస్తున్నాయి. ఇతర భాషా రాష్ట్రాలవారే నీళ్లు ఇస్తుండగా తెలుగు వారు తెలుగు వారికి నీళ్లివ్వకుండా ఎలా అడ్డుకోగలరు? ప్రస్తుతం రాష్ట్రంలో కొన్ని జిల్లాల మధ్య నీటికోసం పోరాటం సాగట్లేదా? వాళ్లు మనకు నీళ్లివ్వరు అంటే అది వారిలో మనపై వ్యతిరేకతను రేపదా? అలాగే వారు మనల్ని హైద్రాబాద్ నుంచి తరిమేస్తారనే అంటున్నారు కొందరు నాయకులు. మరి హైద్రాబాద్‌లో ఇతర రాష్ట్రాలవారు లేరా? అయినా, తెలంగాణ అంటే కేవలం హైద్రాబాదేనా? మిగతా తెలంగాణ జిల్లాల నుంచి తరిమేస్తారని ఎందుకనట్లేదు? అక్కడ ఆయా నాయకులకు వ్యాపార లావాదేవీలు, చరస్థిరాస్థులు లేవా? ఇలా ఎన్నో ప్రశ్నలు అటు, ఇటు ప్రజల్లో చర్చలకు దారి తీస్తున్నాయి. ఇక చివరగా 'హైకమాండ్' మాటే మాకు వేదమన్న వారు రాష్ట్ర విభజన చేస్తే ఊరుకోమంటున్నారు! అదేనా వారు 'హైకమాండ్' కిచ్చిన విలువ? అలా అంటున్న ప్రతివారు వ్యాపార లావాదేవీల్లో తలమునకలైనవారే. హైద్రాబాద్ ప్రాంతంలో స్థిర నివాసాలేర్పర్చుకున్నవారే.

**తెలంగాణాకోసమే ఉద్యమాలు! :** తెలంగాణలో ప్రజా ఉద్యమాలు జరిగాయి. వాటికి నాయకులు తొడయ్యారు.ఆత్మహత్యలు జరిగాయి. ఉప ఎన్నికల్లో మిగతా వారికి డిపాజిట్లే కరవయ్యాయి. అదే సీమాంధ్రలోనైతే 'ప్రజల్లో' సమైక్యవాదానికి అనుకూలంగా ఉద్యమాలు నిరంతరం జరిగాయా? తెలంగాణా ఇచ్చేస్తారేమోనన్న అభద్రతా భావంతో ఈ ప్రాంత నాయకులు గోల చేసినప్పుడే ఈ ప్రాంత ప్రజలు పెద్దగా స్పందించలేదు. తెలంగాణ ఇచ్చినా ఇవ్వకున్నా రెండింటికీ పెద్ద తేడా లేదన్నది సీమాంధ్రలో సుస్పష్టంగా కన్పడుతోంది. నాయకులూ! మీరిక్కడే అభివృద్ధి చెంది మీ అభివృద్ధికి కారణమైన పట్టణాలను అనూహ్యాభివృద్ధికి నోచుకునేట్లు చేయక కేవలం ఒక్క హైద్రాబాద్‌పైనే మమకారం చూపుతున్నారెందుకంటూ ప్రశ్నించువారూ ఎక్కువగానే ఇక్కడున్నారు. అందుక్కారణం.. అక్కడ ఆయా నాయకుల చరస్థిరాస్థులను వీడి రావల్సివస్తుందేమోనన్న భయమే సీమాంధ్ర నాయకుల గోలకు కారణమని నమ్మినవారూ ఈ ప్రాంతంలో కోకొల్లలు.

**క్రైస్తవనాయకుల చూపూ హైద్రాబాద్ వైపే! :** క్రైస్తవ నాయకులూ ఇందుకు భిన్నంగాలేరు. కాస్త ధనం చేరగానే ప్రతివారి చూపు 'హైద్రాబాద్' వైపే. తమ ప్రాంతం మరి గుర్తుకు రానట్లే ఉంటుంది వారి ప్రవర్తన చూస్తుంటే! అందుకు ఉదాహరణగా ఇద్దరు క్రైస్తవనాయకుల జీవితం పార్వతీపురంలో మొదలై ధనం చేరుతున్న కొలదీ విజయనగరం, విశాఖల మధ్యగల భోగాపురం చేరింది. అప్పటికి భోగాపురం వారున్న పార్వతీపురం కన్నా పెద్దది గొప్పది. ఆ తర్వాత అంతకన్నా పెద్దదైన విశాఖపట్నంలో తిష్టవేశారు. స్థిరాస్థులు కొన్నారు. ఆడిటోరియం కట్టారు. ఎవరికీ ఉపయోగపడదన్న సంగతి ఇక్కడివారికి ఎరుకే. ఆ తర్వాత ధనం మరింత చేరింది.. వారి చూపు షరా మామూలుగానే రాజధానివైపు మరలింది. అప్పట్నుంచి వారు రాజకీయనాయకులతోనే అధికశాతం గడిపే వారన్నది తెలిసిందే. ఆ తర్వాత పతనమై 'పోయారు' వారిలో ఒకరు ఈ లోకాన లేకుండానే 'పోయారు".వారిలనే నేడు ఎందరో ఆయా పట్టణాలకు చెందిన క్రైస్తవనాయకులు హైద్రాబాద్ చేరుతున్నారు.తద్వారా తమ ఆస్తులను అక్కడికి చేరవేస్తున్నారనే కదా అర్థం. మరి, వారి ఎదుగుదలకు ఆలంబనగా నిలిచిన ఆయా పట్టణాలు అనూహ్య అభివృద్ధికి నోచుకునేదెప్పుడు? రాష్ట్రం రెండుగా విభజించినప్పుడే వారి వాదనా వేదనా కాస్త చెవినబెట్టండి! – బ్రదర్ వై.కనకరాజు.

**ఇది ఇరుప్రాంతాల నాయకుల, ప్రజల మాటలనుబట్టి వ్రాయబడింది.**




◉ మొసళ్లకు నీళ్లలో కళ్లు కనిపించవనే విషయం చాలా మందికి తెలియదు. బయటకొచ్చినప్పుడే బాగా చూడగలుగుతాయి. కాని రంగులను మాత్రం గుర్తించలేవు.

◉ మనిషి శరీరంలో - పడుకున్నప్పుడు 60 క్యాలరీలు, తింటున్నప్పుడు 85 క్యాలరీలు ఖర్చవుతాయి. అదే కంప్యూటర్ ముందు కూర్చుని పని చేస్తున్నప్పుడు 135 క్యాలరీలు ఖర్చవుతాయి.

◉ డాలర్ గుర్తును డిజైన్ చేసింది ఆలివర్ పొలాక్. ఆయన 1788లో ఆ గుర్తును తయారు చేశాడు.



◉ ఏనుగు మెదడు బరువు దాదాపు ఐదు కిలోలు ఉంటుంది.

◉ మహిళా కుస్తీ ఆటగాళ్లు (రెజ్లర్స్) ఎక్కువగా ఉన్నది కెనడాలో.

◉ ఇంగ్లీషును ప్రధాన భాషగా (ఫస్ట్ లాంగ్వేజ్) కలిగి ఉన్న ప్రజలు ప్రపంచ జనాభాలో ఐదు శాతం మాత్రమే. అదే మాండరిన్ చైనీస్‌ను ప్రధాన భాషగా కలిగి ఉన్నవారు పద్నాలుగు శాతం.

◉ ప్రపంచ జనాభాలో ఆస్ట్రేలియా దేశపు జనాభా ఒక్క శాతమే, కాని ప్రపంచంలో ఎక్కువ మంది జూదగాళ్లు ఉన్నది మాత్రం ఆ దేశంలోనే.

◉ అమెరికా అధికార చిహ్నం బాల్డ్ ఈగిల్. కానీ వీటి సంఖ్య అమెరికాలో కన్నా బ్రిటీష్‌కొలంబియాలో అత్యధికం.

◉ కంప్యూటర్ పరిభాషలో ఎనిమిది బిట్లను ఒక 'బైట్' అంటారు. అలాగే నాలుగు బిట్లను 'నిబుల్' అనాలి.


◉ స్ఫింక్ రకం పిల్లులకు ఒంటిమీద వెంట్రుకలు ఉండవు.

◉ ఒక మొక్కజొన్న పొత్తులో సగటున పదహారు వరుసల గింజలుంటాయి.

◉ 1405 ఫారన్‌హీట్ డిగ్రీలదాకా వేడిచేస్తే వజ్రం ఆవిరిగా మారుతుంది.

◉ తాగిన ఇరవై నిమిషాల వ్యవధిలో తేనె రక్తంలో కలిసిపోతుంది.






◉ గంటకు వంద మైళ్ల వేగంతో ఒక కారులో బయలుదేరితే మన సౌరకుటుంబం ఆవల ఉన్న అతి దగ్గరి నక్షత్రాన్ని చేరుకోవడానికి 2.9 కోట్ల సంవత్సరాలు పడుతుంది.

◉ దక్షిణాఫ్రికా దేశానికి మూడు రాజధానులున్నాయి. అవి ప్రిటోరియా, కేప్‌టౌన్, బ్లూమ్‌ఫోంటీన్.

◉ మనిషి చనిపోయాక శరీరం బిగుసుకుపోవడం తలనుంచి ప్రారంభమవుతుంది. మళ్లీ కొద్దిగంటల తర్వాత బిగిసిన శరీరం మెత్తబడుతుంది. ఆ ప్రక్రియ కూడా తల నుంచే మొదలవుతుంది.

◉ ఒక కాలిలో రక్తప్రసరణ పైనుంచి కిందకి జరుగుతున్నప్పుడు రెండో కాలికి కింది నుంచి పైకి ప్రసరిస్తుంది.

◉ ప్రపంచంలో మూడింట రెండు వంతుల కోబాల్ట్ ఖనిజం ఒక్క జైరీ దేశంలోనే ఉత్పత్తి అవుతోంది.



◉ కుక్క వందరకాల ముఖకవళికలను ప్రదర్శించగలదు.

◉ వేడి వాతావరణంలో వెంట్రుకలు త్వరగా పెరుగుతాయి. అంటే చలికాలంలోకంటే వేసవిలో వెంట్రుకలు వేగంగా పెరుగుతాయన్నమాట.

◉ సగటు నగరజీవి తన జీవితకాలంలో రెండు వారాల పాటు ట్రాఫిక్ సిగ్నల్ల దగ్గర ఎర్రలైటు ఎప్పుడు మారుతుందా అంటూ నిరీక్షిస్తుంటాడు.

◉ 70 ఏళ్ళ వయస్సు మనిషి తన జీవితంలో అప్పటిదాకా తాగిన నీటి పరిమాణం సుమారు తొమ్మిదివేల గ్యాలన్లు.

◉ క్రెడిట్ కార్డు ఉన్న పాశ్చాత్యులలో డెబ్బయి శాతం మంది డిసెంబర్ నెలలోనే దాన్ని ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. దానికి కారణం క్రిస్మస్ పండగే.



# భర్త భార్యను విడచి... భార్య భర్తను విడచి..!

❑ ఓ క్రైస్తవుడా! నీతో ఉన్నది నీ సొంత(స్వ)భార్యేనా? ❑ ఓ క్రైస్తవురాలా! నీతో ఉన్నది నీ సొంత(స్వ)భర్తేనా?



బైబిలేమో ప్రతివానికి సొంత(స్వ)భార్య ఉండాలంటుంది. అందుకు భిన్నంగా రాష్ట్రంలో అనేక బోధకులున్నారు. బైబిల్ భార్యను విడుచుట తప్పంటుంది. విడుచుట తప్పదనుకుంటే ఆమె వ్యభిచారిణి అయితే అందుకు  అనుమతించినట్లు బైబిల్లో చదువగలం. బైబిల్లో గల దైవోద్దేశ్యాల లోతుల్లోకివెళ్తే భార్యను విడుచుటకు బైబిల్ ఎట్టి పరిస్థితుల్లోను అనుమతించుటలేదన్నది స్పష్టమౌతుంది. ఇప్పుడాలోచించండి. క్రైస్తవుల్లో ఎంతమంది జీవితాలు కడవరకు సొంత(స్వ)భార్యతో సాగాయో.. సాగుతున్నాయో!. అనేకమంది కనీసం చట్టప్రకారం భార్యకు విడాకులు ఇవ్వకుండా ఇతర స్త్రీలతో కాపురం చేయుట వింటున్నాం.. చూస్తున్నాం. వారినే అనేకులకు తమ భార్యగా చూపుట కడు దౌర్భాగ్యం. అలాగే స్త్రీలు కూడా తమ భర్తలకు విడాకులు ఇవ్వకుండా ఇతర పురుషులను భర్తలుగా  చూపుట చట్టప్రకారం నేరం. **బైబిల్ ప్రకారంగా చూస్తే అట్టివారు క్రీస్తుతో సంబంధం లేనివారు. దేవుని కుటుంబానికి  చెందనివారన్నది నిర్వివాదం. ప్రభువుతో సంబంధంలేనివారు బోధకులమని, సేవకులమని, విశ్వాసులమని చెప్పుకొని సంఘాన్నేగాక సమాజాన్నీ మోసగించుట కడుదౌర్భాగ్యం.. హేయం.** ఈ కోవకు చెందినవారు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలోను కనబడుతూ, ఆ ముసుగున తమ పబ్బం గడుపుకుంటున్నారని తెలుస్తోంది. అటువంటివారిని, వారి క్రియలను అసహ్యించుకుంటున్నవారు ఈ విషయాలపై బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఆ చర్చల అక్షరరూపమే ఇప్పుడు మీరు చదివింది. అట్టివారు ఇకపైనైనా తమ జీవితాలను మార్చుకొని సంఘంలో, సమాజంలో మంచి సాక్ష్యం పొందేందుకు ప్రయత్నించుట మేలు. **భార్య భర్తల విషయమై బైబిల్లో దేవుడు చెప్పినట్లు క్రైస్తవులు సొంత(స్వ)భార్య గలిగి ఉండాలి. అలాగే ప్రతి స్త్రీకి సొంత(స్వ)భర్త ఉండాలి.**    *- ప్రేమతో బ్రదర్ వై. కనకరాజు*

***లోకోక్తులు :*** ➤ **మంచిగా జీవించు. మరణించీ జీవించు -బ్రదర్ వైకెయార్.**

➤ **దేవునితో నడిచేవారిలో చూచే ఆనందం పాపం చేస్తున్నవారిలో చూడలేం.- డా.పి.జె.ఎస్.పాల్,విశాఖ.**

➤ **మంచిదారిలో నడిచే వారికి ఏముళ్ళూ గుచ్చుకోవు. దారి తప్పి ప్రవర్తిస్తే జీవితం కంటక ప్రాయం అవుతుంది.**

➤ **తప్పుపట్టుకోవడం కన్నా ఆ తప్పుని సరిదిద్దుకునే అవకాశాన్ని ఇవ్వడమే మిన్న. మానవత్వానికి అసలైన కొలమానం క్షమాగుణమే.**

## జనవరి... నాడు!

History...'JANUARY'!

➤ క్రీ.శ. 1610  గురు (జూపిటర్) గ్రహానికున్న నాలుగు ఉపగ్రహాలను గెలీలియో గెలీలి కనుగొన్నాడు. ఆ నాలుగూ 'గెలీలియో మూన్స్' గా ప్రసిద్ధి పొందాయి.

**జనవరి 7**

➤ క్రీ.శ. 1942 మోటార్ న్యూరాన్ వ్యాధితో అంగుళమైనా కదలలేని స్థితిలోనూ వీల్‌ఛెయిర్ నుంచే విశ్వం గురించిన అనేక సిద్ధాంతాలు వెలువరిస్తున్న సుప్రసిద్ధ భౌతికశాస్త్రవేత్త స్టీఫెన్ విలియం హాకింగ్ (బ్రిటన్) పుట్టినరోజు.

**జనవరి 8**

➤ ప్రవాస భారతీయుల దినోత్సవం. 1915లో ఇదే తేదీన దక్షిణాఫ్రికా నుంచి తిరిగివచ్చిన గాంధీజీ ఇక్కడే  ఉండి కాంగ్రెస్‌లో చేరి భారత స్వతంత్ర్య పోరాటాన్ని ముందుండి నడిపించారు.

**జనవరి 9**

➤ క్రీ.శ. 1863 లండన్‌లో భూగర్భ రైల్వే ప్రారంభం.

➤ క్రీ.శ. 1920 నానాజాతి సమితిలో భారత్ సభ్యత్వం పొందింది.

**జనవరి 10**

➤ క్రీ.శ. 1613 సూరత్‌లో వ్యాపారం చేసుకొనేందుకు అర్థించిన ఈస్టిండియా కంపెనీకి మొఘల్ చక్రవర్తి జహంగీర్ అనుమతులిచ్చాడు.

**జనవరి 11**

➤ క్రీ.శ. 1863 వివేకనందుడి జన్మదినం. ఈ రోజున మన దేశంలో 'జాతీయ యువజన దినోత్సవం
(నేషనల్ యూత్ డే)' గా జరుపుకొంటారు.  వివేకానందుడి అసలు పేరు నరేంద్రనాథ దత్తు.

**జనవరి 12**

➤ క్రీ.శ. 1938 శాస్త్రసాంకేతిక విషయాలను చర్చిపెద్దలు అంగీకరించని కాలంలో డార్విన్ ప్రతిపాదించిన
జీవపరిణామ సిద్ధాంతానికి చర్చ్ ఆఫ్ ఇంగ్లండ్ ఆమోదం లభించింది.

**జనవరి 13**

# దేవుని గొఱ్ఱెపిల్ల



**డా.జి.ప్రకాశ్ బాబు**
చరిత్ర మరియు పురావస్తు శాఖ,
ఆంధ్రాయూనివర్సిటీ, విశాఖపట్నం.



మన యతిక్రమ క్రియలను బట్టి అతడు గాయపరచబడెను. మన దోషములను బట్టి నలుగ గొట్టబడెను. మన సమాధానార్థమైన శిక్ష అతని మీద మోపబడెను. అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగుచున్నది.(యెషయా 53:5).

యేసుక్రీస్తు ప్రభువు యొక్క శ్రమలను ధ్యానించుచూ మన జీవితములను ఆయనకు సమర్పించు కాలమును సంఘచరిత్రలో 'శ్రమ కాలము (లెంట్)' అని అంటారు. ప్రభువుయొక్క శ్రమ, మరణ, పునరుత్థానములను గురించిన సంఘటనలు క్రైస్తవులు ఎక్కువగా లెంటు కాలములో ధ్యానించెదరు. భస్మబుధవారముతో ప్రారంభమగు 'లెంటు' కాలము పునరుత్థాన దినముతో ముగియును, ప్రజలందరు వారి పాపములనుండి విడుదల పొంది రక్షింపబడవలెనని దేవుడు తన కుమారుడైన యేసుక్రీస్తును ఈ లోకమునకు పంపెను. (1 తిమోతి 1:23) ఎవడును ఎప్పుడైనను దేవుని చూడలేదు. కనుక దేవుడు యేసుక్రీస్తు రూపములో మానవులకు ప్రత్యక్షమైనవాడు. శరీరధారియైన క్రీస్తు కృపాసత్య సంపూర్ణుడుగా మనమధ్య నివసించెను. లోకమువైపు దృష్టిని కేంద్రీకరించిన మనుష్యులను పరలోకమువైపు మళ్ళించెను. మోషే ధర్మశాస్త్రము భిన్నమైన రీతిలో బోధించెను.

ఏది ఏమైనను యూదుల జీవితములో పస్కాపండుగ ఒక ప్రముఖమైన పాత్రను నిర్వహించనదనుట నిర్వివాదాంశము. నాటికినీ, నేటికినీ అది స్వాతంత్ర్యమును, విడుదలను కలిగించిన పండుగ. "it is representative of god's love and 'saving acts'. శారీరకముగాను, ఆత్మీయముగాను అనచివేతకు గురియైన ప్రజలకు గొప్ప నిరీక్షణను కలిగించింది. కుటుంబ పరమైన పండుగైనను అది తరతరముల వారి మధ్య ఐక్యత సాధించిన యూదుల పండుగలలో ప్రాముఖ్యతను సంతరించుకున్నది. దేవుని ప్రేమను, ఆయన రక్షణ చర్యలను తలంచుకొనుచూ, క్రైస్తవులు దానిని జ్ఞాపకార్థముగా ఆచరించుచున్నారు. పస్కా కృతజ్ఞతలు చెల్లించెడి పండుగ. infine, 'it is a religious festival commemorating God's deliverance of the jews from bondage'. it is a festival of thanks giving.

క్రైస్తవులైనా, క్రైస్తవేతరులైనా గమనించవలసింది ఏమనగా మన జన్మ, కర్మ, పాపములకు ప్రాయశ్చిత్తము మరణము. అయితే ప్రేమాస్వరూపియైన మన ప్రభువు మన పాపములకు ప్రాయశ్చిత్తముగా పస్కా బలిపశువును తనకు తాను సమర్పించుకొని, శిలువ మరణమునొంది మనకు విడుదల కలిగించెను. 'ఆయనే మన పాపములను శాంతికరమై యున్నాడు. మన పాపములకు మాత్రమే కాదు సర్వలోకమునకును శాంతికరమై ఉన్నాడు. (1యోహాను 2:2) మనము క్షయమైన వస్తువులచేత విమోచింపబడలేదు గాని అమూల్యమైన రక్తముచేత అనగా నిర్దోషమును, నిష్కళంకమునగు గొర్రెపిల్ల వంటి క్రీస్తు రక్తముచేత విమోచింపబడితిమి (1పేతురు 1:19). ఈ విమోచన లేదా విడుదలను కాపాడుకొనవలెను సుమా! మరల, మరలా దాస్యమను కాడిక్రింద చిక్కుకొని పోకుండా క్రీస్తు మనకు అనుగ్రహించిన ఈ స్వాతంత్ర్యమును అంతము వరకు జాగ్రత్తగా కాపాడు కొనవలెను. యూదులు విశ్వాసమునకు పస్కా కేంద్రబిందువు. క్రైస్తవులందరికీ ఇదే లక్ష్యము. ప్రభురాత్రి భోజనం పస్కా విందునకు ప్రతీక. పస్కా పండుగలో ఆనాడు గొర్రెపిల్ల రక్తమును చిందించినది. నేడు పస్కా గొర్రెపిల్లయైన యేసుక్రీస్తు సిలువపై తన రక్తమును చిందించి 'రక్షప్రోక్షణ - పాపవిమోచన' కలిగించెను. మన ప్రభువైతే పాపములనిమిత్తమే సదాకాలము నిలుచు ఏకైక బలిని అర్పించెను.(హెబ్రి 10:12) రక్తము చిందింపకుండా పాపక్షమాపణ కలుగదు. నాడు ఐగుప్తు దాస్యము నుండి, నేడు పాపదాస్యము నుండి విడుదల కలిగిన సంతోషముతో పండుగా చేసుకొనుట కద్దు. festivals are occasion of joy. there one of the times for thanking God for blessings. he has showed upon all people and for granting relief to the poor and oppressed.  పస్కా గొర్రెపిల్ల ప్రత్యేకమైనది. క్రీస్తు మన పస్కా పశువు. క్రీస్తు దేవుని గొర్రెపిల్ల. పస్కా గొర్రెపిల్ల మాంసము అగ్నిచేత కాల్చబడవలెను. కాల్చబడుట ప్రభువైన యేసు మరణము వరకు ఆయన అనుభవించిన ఘోర శ్రమలకు సంకేతం. దేవుని కోపము అగ్ని వంటిది. క్రీస్తు మన కొరకు శాపగ్రస్తుడయ్యెను. గొర్రెపిల్ల రక్తము ఇశ్రాయేలీయులను ఐగుప్తు దాస్యము నుండి విడిపించినది. కానీ క్రీస్తు రక్తమైతే దేవుని ఉగ్రతనుండి, ధర్మశాస్త్రము యొక్క శాపమునుండి, నరకయాతన నుండి విశ్వాసులను సంరక్షించింది. పస్కా జంతు మాంసమును తినుట యేసుక్రీస్తు శరీరము తినుటకు సూచన. the solemn eating of the flesh of the lamb was typical of our gosple duly to christ the best of the unleavened bread was typical of the 'christian life.. జీవించునంతకాలము ఆయనయందు ఆనందించుచు, ఆయన మన కొరకు చేసిన మేలులను బట్టి ఆయనకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించవలెను. ఆయన మనలను స్వతంత్రులుగా చేసినందుకు ఆయనకు స్తోత్రములు. కాబట్టి అట్టి స్వాతంత్ర్యములో మనము స్థిరముగా నిలిచి మరల దాస్యమను కాడి క్రింద చిక్కుకొనకూడదు (గలతీ 5:1). ప్రభువైన యేసుక్రీస్తు కృప మీ ఆత్మకు తోడైయుండును గాక, ఆమెన్.



★ లేఖనములనుగాని దేవుని శక్తినిగాని యెరుగక మీరు పొరబడుచున్నారు.
మన ప్రభువైన యేసుక్రీస్తు పలికిన పై మాటకు అక్షర సాక్ష్యమే ఈ శీర్షిక!

# ఏది సత్యము? ఏదసత్యము?!



నేడు క్రైస్తవ సమాజంలో బోధలు, సంఘాల్లో జరుగుతున్న సంఘటనల ఆధారంగా అందరూ గ్రహించే విధంగా ఈ శీర్షిక ఉండనుంది. ఈ శీర్షికలో సన్నివేశాలు, పాత్రలను గురించి మీరు ఇదివరలో చూచి లేక వినుండొచ్చు. లేదా ఇకముందైనా మీకు ఆ అనుభవం కలగొచ్చు. ఏదేమైనా సత్యాన్ని అనగా వాక్యాన్ని తెలియజేయుటయే దీని ముఖ్యోద్దేశం. ఇక చదవండి... ఆశ్చర్యపోకతప్పదన్నది నా నమ్మకం. – బ్రదర్ వై.యల్.రవిరాజు

## సత్యాన్వేషకులు !

పెద్ద పెద్ద చర్చిల్లో వాక్యానికి తగిన ప్రాముఖ్యత ఇవ్వకపోవడం చూచి ఈ సారి సాధారణమైన చర్చికి వెళ్ళుటకు నిశ్చయించుకున్నారు సత్యాన్వేషకులు. వారి ఊళ్లో ఉన్న ఓ చిన్న కట్టడంలో నిర్వహిస్తున్న సంఘానికి వెళ్లారు. పాటలు సాగుతున్నాయి. సంఘస్థులందరూ క్రిందనే కూర్చున్నారు. చివరన అటు పది ఇటు పది కుర్చీలు ఉన్నాయి. కాని ఖాళీగా లేవు. పెద్ద వయస్కులు కూర్చుండుట చూచి సత్యాన్వేషకులు కూడా క్రిందనే కూర్చున్నారు. ఇంతలో ప్రసంగానికి పాస్టరుగారు నిల్చుని వాక్యాన్ని చెప్పుట ప్రారంభించారు. యేసుక్రీస్తు చేసిన కార్యాలు, అద్భుతాలు, బోధలోనున్న మాటలను గుర్తుచేస్తూ అందరికీ అర్థమయ్యే విధంగా వివరించుట చూచి సత్యాన్వేషకులు ఎంతో సంతోషించారు. ఆ సంఘంలో మాన్యులు, సమాన్యులూ ఉన్నారు. ఇంచుమించు గంటకు పైగా వాక్యాన్ని బోధించిన పాస్టరుగారిని చూచి లోలోపలే మురిసిపోయారు సత్యాన్వేషకులు. వాక్య పరిచర్య అవగానే ఒక పాట కానుకలతో చివరి ఘట్టానికి చేరుకుంది ఆరాధన. పాస్టరుగారు ముగింపు ప్రార్థన దీవెనలతో సంఘ ఆరాధనను ముగించారు. సంఘస్థులు ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకుంటూ లేచారు. కొందరు పాస్టర్‌గారితో ప్రార్థన చేయించుకొనేందుకు నిలుచున్నారు. సత్యాన్వేషకులు సంఘస్థుల ఉత్సాహాన్ని చూచి దేవుని స్తుతించారు. అయితే పాస్టరుగారు సంఘస్థులలో కొందరినే ప్రత్యేకంగా పలకరిస్తూ వారితో ముచ్చటిస్తున్నారు. వారెవరని ఆరా తీస్తే ఆ ఊరిలో ఉన్న గొప్పవాళ్ళలో కొందరని తెలిసింది. యేసుక్రీస్తు అందరినీ సమానంగానే చూచారని చెప్పిన పాస్టర్‌గారే ఇలా చేయుట చూచి సహించలేకపోయారు సత్యాన్వేషకులు. ఇక అస్సలు ఆలస్యం చేయక వెంటనే పాస్టరుగారి దగ్గరకు వెళ్ళి ఇలా అడిగారు. "పాస్టరుగారు అటువైపు ఇంతమంది మీ ప్రార్థనలకోసం వేచియుంటే ఇక్కడ ఏం మాట్లాడుతున్నారు? గొప్పవాళ్ళకు ఇచ్చిన ప్రాముఖ్యతను పేదవారికి మీరివ్వరా? ఇప్పటివరకు మీరు చేసిన ప్రసంగంలో యేసుక్రీస్తు అందర్నీ సమానంగానే చూచారని చెప్పారు. మరి మీ సంగతేంటి?" అని అడిగేసరికి పాస్టర్ నోట మాట రాలేదు. ఈ మాటలను విన్న పేద విశ్వాసులు లోలోపల సంతోషించారు. ఇంత చక్కగా వాక్యాన్ని వివరించిన మీరు ఇటువంటి వ్యత్యాసం చూపుట తగదని గ్రహించాలని సూచించారు. మీ సంఘం అభివృద్ధి కాకపోవుటకు కారణం కూడా మీ ప్రవర్తనేనని గ్రహించాలని సత్యాన్వేషకులు తెలియజేసారు. సత్యాన్వేషకుల మాటలను గ్రహించిన పాస్టరుగారు తన తప్పును తెలుసుకొని లోలోపల ఇటువంటి తప్పు మరలా పునరావృతం కాకుండేట్లు చూచుకుంటానని అనుకుని, సత్యాన్వేషకులను క్షమించుమని కోరారు. ఇలా ఎందరు పాస్టర్లుంటారు? ఆలోచించాలి!

**చదివిన సంఘటనలోవలే నేడు ఎన్నో సంఘాల్లో వాక్యానికి ఇవ్వాల్సిన ప్రాముఖ్యతను ఇతరేతర విషయాలకు ఇచ్చుట మనం చూస్తున్నదే. నిజాన్ని నిర్భయంగా చెప్పుటలో సత్యాన్వేషకులవలే జీవించాలి. అందుకు దేవుడే మనకు తోడు. ఈ శీర్షికపై మీ అభిప్రాయాలు, సూచనలు తెలపండి. అలాగే ఇటువంటి సంఘటనలు మీ దృష్టికి వస్తే మాకు తెలిపేందుకు సంకోచించకండి. అలాగే సత్యానికి సంబంధించిన పై విషయాల వంటివి మీకు తెలిస్తే మాకు వ్రాయుట మరువకండి. దాన్ని మీ ఫొటో, పేరుతోనే ప్రచురించగలం.**

# నోరు జారి...





మజ్లిస్ ఎమ్మెల్యే నోరు జారితే ఏమయిందో... అందుకు ప్రతిగా హైందవ స్వామి కమలానంద నోరు జారితే ఏమయిందో తెలిసిందే!

***క్రైస్తవులకో హెచ్చరిక :*** పరమత దూషణ, వ్యక్తి దూషణ ఎంత చేటు తెస్తుందో తెలుసుకోవాలి. అలాగే మనలో ఎందరో ఇతర మత గ్రంథాలను, వారి దేవుళ్లనబడిన వారిని ఉటంకిస్తూ బోధలు చేస్తున్నారు. రాతలూ రాస్తున్నారు. వారి గ్రంథాల్లో యేసు ఉన్నారంటూ చెబుతున్నారు కొందరు. వారిని విమర్శిస్తున్న వారు మరికొందరు. ఇతరులు పూజించే వారిని యేసుతో సరిపోల్చుతూ వారికంటే యేసే ఎంతో గొప్పంటున్నారు ఇంకొందరు. అలా అన్న క్రైస్తవులు ఇదివరకెన్నో కేసులు ఎదుర్కొన్నారు. జైళ్లకూ వెళ్లారు. హైందవ సోదరులచే చెప్పుదెబ్బలూ తిన్నారన్న సాక్ష్యాలు వింటున్నాం. అటువంటివారందరూ బుద్ధిహీనులు. కొన్నేళ్ల క్రితం హైందవ గ్రంథాల జోలికెళ్లి రాతలతో బోధించే ఓ బోధకుడు జైలు జీవితాన్ని చవిచూచాడని విన్నాం.అలాగే హైద్రాబాద్ వాసియైన మరో క్రైస్తవ బోధకుడు(?) కోర్టు మెట్లెక్కారని వింటున్నాం. ఈ మధ్యే విశాఖ జిల్లా యలమంచిలి ప్రాంతాల్లోను కొందరు పోలీసు స్టేషన్ మెట్లెక్కవలసి వచ్చిందని తెలిసింది. క్రైస్తవులు బైబిలు చదివి, గ్రహించాలి. అందుకు అనుకూలంగా జీవించాలి. ఆ జీవితాన్ని లోకాన్ని మాదిరిగా చూపాలి. ఆ మాదిరి ఇతరుల్ని ప్రభావితం చేయగలగాలి. మన బోధ బైబిలు మాత్రమే కావాలి. మనం చెప్పే ఉపమానాలు లోకంలో జరిగిన, జరుగుతున్న వివాదాస్పదం కాని సంఘటనలైయుండేట్లు చూచుకోవాలి. లేకుంటే మీ బోధలు ఎవర్నీ ప్రభావితం చేయవు.. లోకాన అవి ఫలించవు. నిష్ఫలమైన బోధలు అనవసరం. అట్టి ప్రయాస వృథాయే.. జాగ్రత్త సుమా!

క్రీస్తు మాదిరిగా జీవించేందుకు ప్రయత్నించాలి.. అందుకు మనకు బైబిలే చాలు! అది చదివి గ్రహించడానికి ఈ జీవితమే సరిపోదని నాకనిపిస్తుంది. అందువల్ల చదివి గ్రహించిందే ఆచరణలో చూపుదాం.

మన బోధలు, ఏవైనా ఇతరుల్ని ఆలోచింపజేయగలిగితే చాలు. వారిలో ఉద్రేకాన్ని రేపేట్లుండరాదన్నది ఎరగండి. వారిలో కోపం రేగితే, నరుని కోపం దేవుని నీతిని నెరవేర్చదన్న బైబిలు మాటనుబట్టి ఆయా బోధకులు, రచయితలు తీర్పుకు లోనౌతారు జాగ్రత్త సుమా! ప్రేమతో బ్రదర్ వై. కనకరాజు

## చెత్తరాతలతోను, దుర్బోధలతోను క్రైస్తవ్యాన్ని కలుషితం చేస్తున్న...



# 'ఎవర్నీ' విడువం... వదలం!

పనికిమాలిన రాతలతో... బోధలతో 'క్రైస్తవులను' గలిబిలికి గురిచేస్తున్న మరో దొంగ బోధకుడు...ప్రొఫెసర్ ఎఫ్రాయిమ్. 'క్రైస్తవనాడు' పాఠకులకు తెల్సినవాడే. ఇతగాడి రాతలు, బోధలు ఎంతటి హీనమో రాబోవు 'క్రైస్తవనాడు' పేపర్లలో చదవండి. వీలున్నంతమట్టుకు మరనేకులకు తెలపండి. దుర్బోధకుల నుంచి అనేకులను రక్షించాలన్న ఎందరి కోరికనో నిజంచేయుటలో 'క్రైస్తవనాడు' ఎప్పుడూ ముందంజే. నిఖార్సైన బోధలెలా ఉంటాయో, అవి బోధించే వారి బ్రతుకులెలా ఉంటాయో తెలియజేయుటలో 'క్రైస్తవనాడు' వెరవదు. ఎట్టి ప్రలోభాలకు లోనుకాదు అన్న పాఠకుల నమ్మకమే మాకొబలం. మా రాతలు అనేకుల్ని 'వాక్యం'లో కట్టుటకేగాని పడగొట్టుటకు కాదన్న మీకితాబే మమ్మల్ని దేవునివాక్యంలో గల యథార్థాన్ని వెలికితీయిస్తుంది. 'క్రైస్తవనాడు' ద్వారా అనేకులకు చేరవేస్తుంది. అందుకు 'దేవునికి స్తోత్రము'. మరికొంతమంది దుర్బోధకులనూ రాబోవు రోజుల్లో క్రైస్తవలోకానికి బట్టబయలు చేస్తాం. సత్యాసత్యాలేంటో నిర్ద్వందంగా తెలుపుతాం. వాక్యజ్ఞానాన్ని, దానిభావాన్ని నిరంతరం నేర్చుకొంటూ, 'ఆచరణలో' చూపే ఎన్నో కుటుంబాల్లో మా కుటుంబాన్నీ ఉంచిన 'దేవునికి స్తోత్రము'. వాక్య సారాంశపు సంగతులను ఆలవోకగా రాష్ట్రాలు దాటి చాటించే స్థితిని 'క్రైస్తవనాడు' పేపరుకిచ్చిన తండ్రియైన దేవునికి, ఆయన కుమారుడు మరియు మన రక్షకులైన యేసుక్రీస్తుకు స్తోత్రము చెల్లిస్తున్నాం. – ఎడిటర్స్ ఫ్యామిలీ.

## మనం 'చచ్చే' ఈ లోకమే ఇంతందంగా ఉంటే... ఆపై 'ఇచ్చే' ఆ లోకం ఇంకెంత బాగుంటుందో!

**ఆలోచించండి... అవగాహన చేసుకోండి! 'దేవునికి స్తోత్రము' చెప్పకమానరు.**

మనం 'చచ్చే లోకాన్నే ఇంత రమణీయంగా దృశ్యకావ్యంగా, హృదయానందకరంగా, మన జీవనానికి అనుకూలంగా దేవుడు సిద్ధపరిచారని బైబిల్‌బట్టి తెలుసుకుంటున్నాం. అలాగే మన మరణాంతరం కూడా మనం నిత్యం జీవించేందుకు 'ఇచ్చే లోకం మరెంత బాగుంటుందో వర్ణింపగలమా?! వర్ణించలేము. కాని దేవుడు మనపై ప్రేమతో దాన్ని అక్షరరూపంగా బైబిల్‌ద్వారా తెలిపారు. అది చదివి మరణాంతరం మనకిచ్చేందుకు దేవుడు సిద్ధపరచిన ఆ లోకాన్ని గూర్చి అవగాహన చేసుకొనేందుకే బైబిల్లో 'ప్రకటన గ్రంథంలో' వ్రాయించారు. అట్టి 'దేవునికి స్తోత్రము'

– ప్రేమతో బ్రదర్ వై.కనకరాజు.

**రాబోవు 'క్రైస్తవనాడు'ల్లో...**

- ❑ **సొమ్ములు అమాయకులైన విశ్వాసులవి! సామ్రాజ్యాలు మాత్రం వీరివి!!**
- ❑ **సంఘాల్లో అంగీలేసుకొని 'బైబిల్లోవన్నీ' బోధించే అవకాశంలేని ఉద్యోగాలెందుకు? ఎవరికోసం?**

# దేవుని సేవ నిమిత్తం ఖర్చుపెడితే అప్పులపాలౌతారా?

– బ్రదర్ వై.ఎల్. రవిరాజు

**త**మ పాతజీవితాలను విడిచి క్రైస్తవులుగా మారేవారు రోజురోజుకి పెరుగుట ఎంతో సంతోషకరం. అందు తమ జీవితాలలో దేవుడు చేసిన మేళ్లను బహిరంగంగా ప్రకటించేవారున్నారు. కొందరు మేము క్రీస్తువారమని అనగా క్రైస్తవులమని చెప్పనివారూ ఉన్నారు. మరికొందరు ప్రార్థనలంటూ తమను తామే కించపరచుకొనే విధంగా తిట్టుకుంటూ, దౌర్భాగ్యులుగా చిత్రీకరించుకుంటూ దేవుని బట్టి తాము గొప్పవారమన్న సంగతి మరచినవారుగా ఉన్నారు. ఇట్టివారందరూ దేవుని గొప్పతనాన్ని గ్రహించనివారే. ఇంకొందరు దేవునికి మహిమార్థమై సభలను నిర్వహిస్తున్నామంటారు. కాని అలా నిర్వహించేవారిలో ఎంతోమంది అప్పులపాలౌతున్నామని, మా అస్తులన్నీ అమ్ముకుని మరీ సభలు నిర్వహించామని అనేకులదగ్గర వాపోతుండుట వింటున్నాం.. చూస్తున్నాం. చివరకు వారు ఆ సభలకు ఖర్చుచేసిన దానిలో సగంకూడా రాకపోయేసరికి దండుకోవడానికి బయల్దేరుతారు. దొరికినంత దోచుకుంటూ ఊరూరా తిరుగుతుంటారు. ఇది మనలో అనేకులకు తెలిసిందే! దేవునిసేవ నిమిత్తం ఖర్చుపెడితే దేవుడు అప్పులుపాలు చేస్తారా? తన నిమిత్తం ఖర్చుపెట్టినవారికి దేవుడు ఎగ్గొడతారా? అట్లనరాదు. దేవుని సేవ నిమిత్తం ఒక్కపైసా ఖర్చు చేసినా దానికి వంద రెట్లు ఇచ్చే దేవున్నే మనం కలిగున్నాం. అలాంటప్పుడు సభలను నిర్వహించి అప్పులుపాలగుటకు కారణమేంటని వాక్యమెరిగిన క్రైస్తవ పండితులను ప్రశ్నిస్తే వారిలా అంటారు...

సభలు నిర్వహించే వారు తొలుత దేవుని మహిమార్థమేనని ప్రారంభించి అవి కాస్త చివరకు చేరేసరికి లోకంలో ప్రముఖులుగా పిలువబడుతున్నవారికి సన్మాన సభలుగా మారుట చూస్తున్నాం. వారిని సంతోషింపజేసే ఎంటర్‌టైన్‌మెంట్ సభలుగా కూడా అనేక చోట్ల మారుతుండుట ఎరిగిందే. దేవుని వాక్యానికి ఇవాల్సిన సమాయాన్ని కూడా దొంగలించుటవల్ల ఆ సభలకు ప్రజాధరణ కూడా తక్కువే. అలాంటి సభలు వల్ల అప్పులపాలవక ఏమౌతుంది? వాటివల్ల దేవునికి మహిమ రాదు. దేవునికి మహిమ కలగాలంటే ఆ సభలు ఎదుటివారిని ఆలోచింపజేసేవిగా ఉండాలి. అప్పుడే ఆ సభలు దేవునికి మహిమా ఘనతనిస్తాయి. తద్వారా నిర్వాహకులకు ఆలకించేందుకు వచ్చే విశ్వాసులకు ఆశీర్వాదాలనిస్తాయి. సభల్లో వ్యాపారాత్మక ధోరణి కనబడుట దైవ సంబంధం కానేరదు.

చదివారుగా! వాక్యమెరిగినవారు చెప్పిన దేవుని ఉద్దేశ్యం. ఇకనైనా దేవుని(వాక్యాని)కి ఇవాల్సిన సమయాన్ని దేవునికి కేటాయిస్తే అప్పులపాలవాల్సిన పనిలేదు. దేవుడే దిగ్విజయంగా ఆ సభలను జరిపిస్తారు. అట్టి దేవున్నే మనం కలిగున్నాం. అందుకు 'దేవునికి స్తోత్రము'.

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

## ముత్యాల సరాలు అది స్వర్గం - ఇది నరకం

అది ధగద్ధగాయ మానంగా వెలుగులు విరజిమ్ముతున్న స్వర్ణ సింహాసనం. అధిష్టించినవాడు.. ఎవ్వనిచే జనించు జగమెవ్వని లోపల నుండులీనమై, సర్వము తానే అయిన వాడెవ్వడో ఆ సర్వ సృష్టికర్త తీర్పు తీర్చడానికి దర్బారులో సర్వసన్నద్ధంగా ఉన్నాడు. మొదట చుట్టూరా ఉన్న ప్రజలను ఇరుపక్షాలుగా వేరుచేశారు. కుడి ఎడమలకు విడదీశాడు. గంభీర కంఠస్వరం దశదిశల మ్రోగింది. కుడివైపు వారినుద్దేశించి అన్నారు : "నా తండ్రి ఆశీస్సులకు అర్హులైన మిత్రులారా,రండి. మీ కొరకు ఏర్పాటైన స్వర్గలోకంలోకి ప్రవేశించండి. ఎందుకంటే, నేను ఆకలిగొన్నప్పుడు మీరు భోజనం పెట్టారు. దాహానికి నీరిచ్చి సేద తీర్చారు. పరదేశినై వస్తే పంచన జేర్చి అతిధ్యమిచ్చారు. వస్త్రదానం చేసి వనరులు సమకూర్చారు. అనారోగ్యంలో నన్నాదుకొన్నారు. అపనిందపాలై చెఱసాలలో శిక్షననుభవిస్తుంటే పరామర్శగా నన్ను పలకరించారు".

ఆశ్చర్యంతో అప్పుడు వారన్నారు. "ప్రభూ, మేమా! మీకు అన్ని సేవలు చేశామా? అదెప్పుడు? మీకు ఇన్ని కస్టాలొచ్చాయా? మాకు తెలియనే తెలియవు? మీరు కష్టాలపాలు ఎందుకయ్యారు? మీకిన్ని సేవలు చేసే భాగ్యం మాకు కలిగిందా?" అందుకాయన మందహాసం చేస్తూ, "దైవస్థితిలో ఉన్న నా పేద సోదరులకు మీరు చేసిన ప్రతి పత్కార్యం నాకు చేసినట్లే' అని ఎడమవైపు ఉన్న వారితో ఇలా అన్నాడు. "వెళ్ళండి, దుష్టుని దూతల కోసం సిద్ధం చేసిన అగ్ని జ్వాలలో అనవరతం శ్రమననుభవించండి. నా కుడివైపునున్నవారు చేసిన ఏ ఒక్కసత్కార్యం మీరు నాకు చెయ్యలేదు".వారప్పుడు భయభ్రాంతులై "ప్రభూ, మీరేమిటి! మీకు దుస్థితేమిటి! మేము సాయం చేయకపోవడమేమిటి!" అన్నారు. దానికాయన జవాబు : హీన స్థితిలోనున్న నిరుపేద వారికి మీరు ఏ సాయమూ చేయపోవడం నాకు చెయ్యకపోవడమే.' పాపం వారు శాశ్వత శిక్షపాలయ్యారు. మంచివారు ఆనందమయ అనంత జీవితంలో అడుగుపెట్టారు. ఏది స్వర్గమో ఏది నరకమో మీకీపాటికి తెలిసిపోయి వుంటుంది.


ఉత్కంఠభరితమైన ఈ ఉదంతం బైబిలులో భాగమైన "క్రొత్త నిబంధన" గ్రంథంలో ఉటంకించబడింది. ఆ రాజు రారాజైన దేవుడు. ఇరుపక్షాల వారు మానవులు, నిరుపమానమైన ఇలాంటి విషయాలు కోకొల్లలుగా చెప్పాడు క్రీస్తు యేసు. అంతేకాదు ఆయన ఏది చెప్పినా ప్రతీకాత్మకంగా చెప్పాడు. మంచిమాటలు చెప్పినందుకు చెడ్డవారికి కోపం వచ్చి ఆయనను సిలువ వేసి చంపారు. చంపుతున్న వారిని వారేమి చేయుచున్నారో వారికి తెలియదు గనుక వారిని క్షమించుమని దేవుడుని ప్రార్థించాడు. ఆయన జీవిత చరిత్ర, చేసిన ప్రభోధాలు, వాటి వ్యాఖ్యానాలు, అదే కొత్త నిబంధన గ్రంథంలో వున్నాయి. అది 564 పుటలు గల పుస్తకం, పోస్టు కార్డు వ్రాస్తే చాలు, మీ చిరునామాకు చఉచితంగా పంపిస్తాం.

ఇదీ అడ్రసు

**నిరీక్షణ**

పోస్ట్‌బాక్స్ నెం.608,సీతమ్మధార,
విశాఖపట్నం-13.

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!




(మొదటిపేజీ తరువాయి...)

ఎవరైనా 'సర్వాధికారి' అన్పించుకోవాలంటే 'అన్ని' ఆధిక్యతలు కలిగుండాలి. 'కొన్ని' ఉంటే సరిపోవు. మనుషుల్లో ఎవరైనా సాధారణంగా కొన్ని ఆధిక్యతలనే కనబర్చగలరు. అన్నిట్లో ఆధిక్యత కనబర్చుట అసాధ్యంగానే అన్పిస్తుంది. అది చరిత్రలో అనేకమంది జీవితాల్ని చదివినా లేదా పరీక్షించి చూచినా మనకు ఇట్టే తెలిసిపోతుంది. అయితే శరీరధారియైన దేవునిగా విశ్వవ్యాప్తంగా పూజించబడుతున్న యేసుక్రీస్తు జీవితం అందుకు భిన్నంగా కన్పడుట బైబిల్లో స్పష్టంగా చదువగలం, గ్రహించగలం. ఆయన జననం నుండి మరణం వరకూ వ్రాయబడిన చరిత్ర ఆశ్చర్యం.. ఆశీర్వాదకరం. మరణం తర్వాత పునరుత్థానులైన విధానం అద్వితీయం..చరిత్రలో సంచలనం. అనగా అటువంటి జీవన విధానం గలవారెవరూ యేసుక్రీస్తుకు ముందు తర్వాతా చరిత్రలో లేరన్నది సత్యదూరంకాదు. మరణించిన మానవుడు లేస్తాడని, లేచి అనేకులకు కన్పడి తన్నుతాను బయల్పరచుకుంటారన్న ఊహే ఏరచయితకు రాదు రాలేదు. ఎందుకనగా ఏ మానవుడూ అటువంటిదాన్ని ఊహించలేడు కాబట్టి. ఎందుకు ఊహించరంటే ఏ తరంలోను ఓ మనిషి చనిపోయి మరలా తాను చెప్పినట్లు జీవించుట చూడలేదుగాబట్టి. అలా జరుగుట అప్పట్లోనే కాదుగాని ఇప్పటివరకూ ఎవరూ చూడలేదు. అందువల్ల అసాధ్యాలను సుసాధ్యాలుగా ఊహించి ఎవరు వ్రాసినా అది కల్పితమే అవుతుంది. యేసుక్రీస్తు వారిది 'చరిత్ర'. చరిత్ర నిరూపణకు నిలబడుతుంది. ఊహలు కొట్టివేయబడతాయనుటలో సందేహమే లేదు. ఊహలన్నవి చరిత్ర సత్యాలు కానేరవు. ఆయా సమయాల్లో మనసుల్ని రంజింపజేస్తాయేమోగాని పరిశీలనలో వెలవెలబోతాయి. కాబట్టి చరిత్రకారులు వాటిని లెక్కలోకి తీసుకోరు. కాలాన్ని రెండుగా విభజింపబడుటకు ఆధారపురుషులైన యేసుక్రీస్తు 'సర్వాధికారి'! చరిత్రను వ్రాయాలంటే యేసుక్రీస్తు శకంలోనే వ్రాయాలి. చరిత్ర కాలాన్ని క్రీస్తుపూర్వం, క్రీస్తుశకంగా తన పేరున విభజించుకొన్న యేసుక్రీస్తు అద్వితీయులు. అనగా అట్టివారు ఇప్పటి వరకు జన్మించిన మనుషుల్లో లేరు. ఇకపై ఉండబోరు అనుట అతిశయోక్తి కాదన్నది కోట్లాది క్రైస్తవుల ప్రగాఢ నమ్మకం. 'శకపురుషుడు' అని ఎవర్నైనా వారెంతటి వారైనా సంబోధించలేం. మన దేశంలో రాజుల పేరున వారి వంశాల పేరునా కొన్ని శకాలు చరిత్రలో వ్రాయబడుట చూస్తాం. అవన్నీ కాలగర్భంలో కలిసిపోయాయి. ఎన్నటికీ చెరిగిపోని, కొట్టివేయబడని కాల గర్భంలో కలిసిపోని రీతిన క్రీస్తుశకం మనకు కన్పడుతోంది. ఆలోచిస్తే అది మన కన్నులకు ఆశ్చర్యం కల్గిస్తుంది. ప్రపంచవ్యాప్తంగానున్న లోకులందరూ ఆయన శకాన్ని ఆమోదించుట ఆలోచించు వారికి ఆశ్చర్యం కల్గించకమానదు. యేసుక్రీస్తు శకస్థాపనకై యుద్దాలు చేయలేదు. రక్తపాతం సృష్టించుటెరుగరు. అనాడున్న వారి శిష్యులు అందుకు భిన్నంకాదు. మరెలా సాధ్యమయింది?! అది సత్య దేవుని నిత్య సంకల్పమని బైబిల్లో యేసుని గూర్చి ధ్యానించు వారికిట్టే అవగాహనౌతుంది.

**★ పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది. కాబట్టి మీరు వెళ్లి 'సమస్త జనులను' 'శిష్యులను'గా చేయుడి.**

బైబిల్లో వ్రాయబడిందాన్ని బట్టి ఆయన్ని అనుసరించినవారిని తండ్రియైన దేవుని యొద్దకు చేర్చుటకు పరలోకంపైనా, క్రీస్తు శకంగా నరలోకంపైనా ఆయన అధికారం స్పష్టంగా కన్పడుతోంది. పై వాక్య ప్రకారం యేసు భూమ్మీద తనకధికారం ఇవ్వబడిందన్నారంటే, ఆయనకా అధికారం దేవుడే ఇచ్చినట్లు బైబిలునుబట్టి గ్రహించగలం. దేవుడే లోకాలను కలుగజేసి పాలిస్తున్నారని ఆస్తికుల నమ్మిక. కాబట్టే యేసుక్రీస్తుని 'సర్వాధికారి'గా క్రైస్తవులు భావించి ఆరాధిస్తారు. ఆయన ఇచ్చిన ఆజ్ఞనుబట్టి బైబిల్లోగల సంగతులద్వారా లోకానికి ప్రకటిస్తుంటారు. అట్టి భాగ్యాన్నిచ్చిన 'దేవునికి స్తోత్రము' చెల్లిస్తుంటారు.

## క్రైస్తవనాడు పాఠకులకు క్రీస్తు శకం 2013 సంవత్సర శుభాకాంక్షలు.

*గమనిక* : 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచి సర్వ లోకులకు తండ్రియైన దేవుని, మన ప్రభువైన యేసుక్రీస్తుని అనేక నామాలతో వర్ణిస్తుంది. అందు ఉపమానాలుగా దేవుని సృష్టిలోగల వాటినే తీసుకుంటుంది. ఇతర మత గ్రంథాల జోలికిగాని అలాగే ఇతరుల విశ్వాసాల జోలికిగాని వెళ్లదు. ఇది ఎరుగుక అనేకులు ఇతరుల విశ్వాసాలకు సంబంధించినవాటితో సరిపోల్చుతూ యేసుక్రీస్తుని గొప్పజేయజూస్తున్నారు. అందువల్ల అనేకచోట్ల వివాదాలు రేగుట మనకు తెలిసిందే. అలా బోధించమని బైబిల్లో ఎక్కడా వ్రాయబడలేదు. అందుక్కారణం ప్రభువు అలా చెప్పలేదుగాబట్టి. ప్రభువు 'సువార్త' ప్రకటించేపని అప్పగించారు. 'సువార్త'ంటే ఏంటో బైబిల్లో వ్రాయబడింది. అది ఎరుగకే అట్టివారు తమ ఇష్టానుసారంగా, తమకిష్టమైనట్లు బోధిస్తూ వివాదాస్పదులౌతున్నారు. క్రైస్తవులకది తగదు సుమా!

**యేసుక్రీస్తు ఆశ్చర్యకరుడన్నది మనకు తెలుసు. యేసుక్రీస్తే ఆశ్చర్యపోయిందెప్పుడు?**
**రాబోవు 'క్రైస్తవనాడు'ల్లో...**

## ఎప్పుడూ వినడమేనా?

'లోకం'లో అనేకులు వంటల కార్యక్రమం చూస్తారు.. దాన్ని బట్టి వంటలు చేస్తారు. బట్టలు కుట్టుట నేర్చుకుంటారు.. కుడతారు. ఇవే కాదుగాని చదువుల్లో కూడా చదివినదాన్ని ప్రాక్టికల్‌గా చేస్తారు. తద్వారా జీవనభృతిని కల్పించుకుంటారు. ఇలా లోకంలో నేర్చుకున్నవాటిని జీవితాన వెంటనే అమలు జరిపేందుకు తగు ప్రయత్నాలు చేస్తుంటారు. మనలో అనేకులు మీటింగులని, కూటాలని, గృహ కూటాలని అనేక రకాలుగా దేవుని వాక్యం చెబుతున్నారు.. వింటున్నారు. ఆ వాక్య సారాంశాన్ని తమ జీవితాన క్రియల్లో చూపుతున్నారా అన్నదే ప్రశ్న. దేవుని వాక్యాన్ని తమ జీవితాన వెంటనే చూపేందుకు ఆసక్తి కన్పరుస్తున్నవారే దేవునికిష్టులన్నది గ్రహించాలి.

# 'అప్‌హోల్డ్' స్వచ్ఛంద సేవా సంస్థ దశమ వార్షికోత్సవ వేడుక!

***శ్రీకాకుళం, డిసెంబర్ 8 :*** శ్రీకాకుళం పట్టణంలోని 'అప్‌హోల్డ్' స్వచ్ఛంద సేవా సంస్థ ప్రారంభమై 10 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భమున గత డిసెంబర్ 8వ తేదీన పట్టణంలోని తెలుగు బాప్టిస్టు చర్చిలో సంస్థ సిబ్బంది, ప్రభుత్వోద్యోగులు, ఇతర స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, జిల్లాలోని సీనియర్ పాస్టర్లు, నిరుద్యోగులైన యువకులతో ఘనంగా వేడుకను జరుపుకున్నారు.

గత 10 సంవత్సరాలలో సంస్థ చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమాలను అద్దం పట్టినట్లు వివరించారు. సంస్థ చైర్మన్ అంజూరి ఫిలిప్ తిమోతి, తన తండ్రి నారాయణ పాల్ నేర్పించిన అడుగుజాలను గుర్తుచేసుకొని, సమాజానికి దేవదేవుడు యేసుక్రీస్తు ప్రభువు అందించిన ప్రేమ, బోధల పట్ల ఆకర్షితుడై, ఈ సమాజ సేవా కార్యక్రమాలను చేపడుతూ, ప్రజలకు తనవంతుగా సేవలందిస్తున్నానని తెలియజేశారు. అనంతరం సంస్థ యొక్క వివిధ ప్రాజెక్టులలో పనిచేస్తున్న కో-ఆర్డినేటర్లు సంస్థ ద్వారా కొనసాగుతున్న బేతని హాస్పిటల్, నీటి ఎద్దడి గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న చేతిపంపులు, నిరుద్యోగులుగా ఉన్న గృహిణులకు ఉచిత టైలరింగ్ శిక్షణ, కమ్యూనిటీ హాళ్లు, బీద విధవరాళ్లకు అందిస్తున్న గొర్రెల పంపిణీ చేయూత, లెప్రసీ వ్యాధిగ్రస్తులకు అందిస్తున్న సహాయ సహకారాలు, హెచ్ఐవి వ్యాధిగ్రస్థుల మధ్య చేస్తున్న సేవా కార్యక్రమాలను గూర్చి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ చేశారు. సంస్థ CEO ఎ.లిడియా తిమోతి సంస్థ ద్వారా ఏర్పాటు చేయబడిన చిల్డ్రన్ హోమ్స్‌లో ఉన్న అనాథ పిల్లల కొరకు, హెచ్ఐవి పాజిటివ్ పిల్లల కొరకు అందిస్తున్న సేవలను వివరిస్తూ కంటతడిపెట్టారు. అటువంటి పిల్లల కొరకు అందిస్తున్న సౌకర్యాలకన్నా, వారికి తల్లిదండ్రుల ప్రేమ అవసరమని, భవిష్యత్తులో ప్రతీ ఒక్కరికీ తల్లిదండ్రులను అందించే ప్రక్రియలో కృషి చేస్తామని అభిప్రాయపడ్డారు.

అనంతరం జిల్లా సీనియర్ పాస్టర్ రెవ.డా. గోడి సామ్యేల్ గ్రీటింగ్స్ తెలియజేస్తూ సంస్థ చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాల పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ రోజు నేను ఈ కార్యక్రమానికి హాజరై చాలా ఎక్కువ విషయాలు తెలుసుకొని, నేర్చుకున్నానని ప్రజలలో సంస్థ చేపడుతున్న కార్యక్రమాలను కళ్లకు కట్టినట్లుగా ప్రెజెంటేషన్ చేయడం అభివర్ణనీయమని, ఈ కార్యక్రమానికి హాజరుకానివారు చాలా కోల్పోయారని ఆయన అభిప్రాయపడ్డారు. విశాఖ నుంచి వచ్చిన రెవ. సన్నీ జోసఫ్ సంస్థ చేస్తున్న కార్యక్రమాలనుబట్టి సంస్థాధినేతలను అభినందించారు. అదే క్రమంలో వేడుకలో పాల్గొన్న పాస్టర్ సుజ్ఞాన రావు, పాస్టర్ సద్గుణరావు తమకన్నా వయసులో చిన్నవాడైనప్పటికీ ప్రజలకు ఉపయోగకరమైన కార్యక్రమాలు చేపడుతున్నారని సంస్థ చైర్మన్ ఫిలిప్ తిమోతిని కొనియాడారు.


రెవ.డా. గోడి సామ్యూల్


రెవ. సన్నీ జోసఫ్


పాస్టర్ సద్గుణ రావు


రెవ. సుజ్ఞాన రావు

అనంతరం రెవ. డా. గోడి సామ్యేల్ చేతులమీదుగా సంస్థ యొక్క 2013 సంవత్సర క్యాలెండర్‌ను విడుదల చేశారు. వేడుకలో భాగంగా చిల్డ్రన్ హోమ్స్‌లోని పిల్లలు పాటలు, డ్యాన్సులు ప్రదర్శించగా, లబ్ది పొందిన గిరిజనులు తమ సాంప్రదాయంలో చేసిన 'సవర' నృత్యం ప్రజలను అలరించింది.

*(వార్త సేకరణ : శ్రీకాకుళం ప్రతినిధి)*



'అప్‌హోల్డ్' స్వచ్ఛంద సేవా ప్రాజెక్టులలో పనిచేస్తున్న కో-ఆర్డినేటర్లు


2013 క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న రెవ.డా. గోడి సామ్యూల్‌తో పాస్టర్ ఫిలిఫ్ తిమోతి



'సవర' నృత్యం చేస్తున్న గిరిజనులు

**మీ అవసరాల కోసం... విశాఖజిల్లా పాడేరులో ఎత్నే ట్రైనింగ్ సెంటర్**



అందమైన ఆహ్లాదకరమైన ప్రకృతి ఒడిలో నిర్మించబడిన ఈ ట్రైనింగ్ సెంటర్ నందు 40 మందికి వసతి సౌకర్యంతో బాటు కాన్ఫరెన్సులు నిర్వహించుకునే సదుపాయముంది. అవసరమున్నవారు సద్వినియోగంచేసుకొనేందుకు **9440370558** నెంబరుకు ఫోన్‌చేసి సంప్రదించగలరు.

**అనుభవజ్ఞులు కావలెను!**

'ప్రేషిత' అను మిషనరీ సేవా సమాచార పత్రిక నిర్వహణలో సహకరించుటకు తెలుగు భాషపై అవగాహన కలిగి ఆసక్తి, అనుభవమున్నవారు సంప్రదించండి : **8790999669**




'అప్‌హోల్డ్' స్వచ్ఛంద సేవా సంస్థకు సంబంధించిన మరిన్ని వివరాలు చివరి పేజీలో...

# వీరూ దుర్బోధకులేనా... పరిచర్యా మోసకరమేనా?!

**రాష్ట్రంలో ప్రముఖులుగా ఛలామణి అవుతున్న వారు ఇందున్నారా?!**

## ఆశ్చర్యపోవుట మీ వంతు.. వివరించి నిరూపించుట మా వంతు!

'క్రైస్తవనాడు'.. క్రైస్తవ పేపర్లలో ఓ నూతనాధ్యాయానికి నాంది పలికింది.

సంచలనాత్మక రచనలకు వేదికైంది.. ప్రతి రచన దుర్బోధకుల, మోసగాళ్ల నోల్లు మూయించింది.. అట్టి ఘనమైన రచనలు చేసే కుటుంబం గల ఎడిటర్ ఉన్న తొలి పేపరు 'క్రైస్తవనాడు' అన్న పేరు తెచ్చుకుంది. అందుకు 'దేవునికి స్తోత్రము'.

*క్రీ.శ.2013లో :* ❑ ఘనులనుకున్న మరికొందరి బోధలు ఎంత 'చెత్త'వో బట్టబయలు చేస్తుంది.

❑ వారి బోధలు బైబిలుకు ఎంత వ్యతిరేకమో అందరికీ అర్థమయ్యేరీతిలో వారి ఫోటోలతో సహా ప్రచురించి వివరిస్తుంది. వారికి చేతనైతే.. అంతకు మించి వివరణ ఇవ్వగలిగితే, వారి వివరణా ప్రచురిస్తాం.

❑ దుర్బోధకులు ఎంతటి వారైనా 'క్రైస్తవనాడు' వెరవదు. వారిని క్రైస్తవలోకానికి బాహాటంగా పట్టి తెచ్చి వారి బోధలెంత తప్పో ఇప్పటికే నిరూపించింది.. నిరూపిస్తూనే ఉంటుంది. ఇప్పటికే ఎందరి బోధలనో ఖండించి వారి నోళ్లు ముయించింది 'క్రైస్తవనాడు'. ఇది పాఠకులు ఇచ్చే సాక్ష్యం.

❑ తిరిగి ప్రశ్నించే అవకాశం లేని లేఖనభావ వివరణ 'క్రైస్తవనాడు'కే సాధ్యం అన్న పాఠకుల కితాబే 'క్రైస్తవనాడు'కో బలం.

# దేవుడు నిన్ను దీవించును గాక!



క్రైస్తవుల్లో అనేకుల నోటనుండి వినపడే మాటే ఇది. ఈ మాట ఎంతో రమ్యమైనది, మనోహరమైనది. దేవుని యొద్దనుండి దీవెనలను పొందింపజేసేదే గాని దానికి వేళాపాళ లేకుండా ఎక్కడబడితే అక్కడ ఎప్పుడుబడితే అప్పుడు, ఎవరితోబడితే వారితో చెప్పేదికాదని గ్రహించాలి. అలా కాకుండా తెల్లారి లేచిన దగ్గర్నుంచి రాత్రి పడుకొనేవరకు ఇదే మాటను రోజంతా జపంచేస్తుంటారు కొందరు. ఇది చాలా బాధాకరం, ఒకింత ఆశ్చర్యం! దీవించును గాక! దీవించును గాక! అని అన్నంత మాత్రన దీవెనలు వచ్చేస్తాయా? దీవించుటకు కారణాలు ఉంటాయని కనీస ఆలోచన చేయకుండా పలుకుట ఎంతవరకు న్యాయం? అది ముమ్మాటికీ దేవునికి వ్యతిరేకం. లోకపరంగా ఏం మాట్లాడినా పర్వాలేదుగాని దేవుని విషయంలో మాట్లాడేటప్పుడు బైబిలే ప్రామాణికం. తద్వారా తగు జాగ్రత్తలు తీసుకోకపోతే కోరుండి దరిద్రాన్ని తలమీద వేసుకోవడమేనని అంటుంటారు బైబిల్లో పట్టున్నవారు. ఇది ముమ్మాటికీ నిజమే! ఎందుకంటే మన గురించి తప్పుగా ఎదుటివారు మాట్లాడితే ఊరుకోముగదా! అలాగే దేవుని విషయంలో తప్పుగా మాట్లాడితే ఆయనా ఊరుకోరన్నది గ్రహించాలి, తమ జీవితాలను దైవానుకూలంగా తక్షణం మార్చుకోవాలి. దేవుడు దీవించును అని పలికేముందు ఎందుకు దీవిస్తారో చెప్పాలి. అలా చేసినప్పుడే దీవిస్తారనీ తెలియజేయాలి. అంతేగాని ఎదుటివారిని సంతోషింపజేయాలి, వారిచ్చే వాటికోసం అమూల్యమైన దేవుని మాటలను వాడుట అంత శ్రేయస్కరం కాదని క్రైస్తవ పండితుల మాట. ఈ విషయాన్ని అందరూ ఆలోచించాలి. ***- ప్రేమతో బ్రదర్ వై.ఎల్. రవిరాజు***


# 'హోలీ' న్యూయరా! 'హ్యాపీ' అంటే?!



ప్రతి సంవత్సరం 'హ్యాపీ' న్యూ ఇయర్ అంటూ ఒకర్నొకరు విష్ చేసుకుంటుంటారు. అలాగే పండుగలప్పుడు కూడా ఆయా పండుగలకు ముందు 'హ్యాపీ'ని చేర్చి విష్ చేసుకొనుట చూస్తుంటాం. ఇంతకు న్యూ ఇయర్ అంతటా హ్యాపీగా ఉంటున్నామా అన్నదే ప్రశ్న. ఉండాలనే విష్ చేసుకుంటున్నాం. అయినా సంవత్సరం పొడుగునా 'హ్యాపీ'గా ఉండలేకపోతున్నాం. అసలు 'హ్యాపీ' ఎక్కడుంది? అంటే అది దేవునిలోనే ఉందన్నది ఎరుగుట ఎంతో ఆశీర్వాదకరం. అట్టివారే 'హ్యాపీ'కి సరైన నిర్వచనం చెప్పగలరు. రేపేం జరుగుతుందో మనకు తెలీదు. అంతెందుకు మరుక్షణం మేమౌతుందో కూడా ఎరుగలేము. కాని మరుక్షణాన్ని, రూపటిని, సంవత్సరాన్ని ఇలా 'యుగాంతం' వరకు ఎరిగి దేవన్ని మాత్రం మనమెరుగుదుము. కాలాలు సమయాలు ఆయన చేతిలో ఉన్నాయంటుంది బైబిలు. అందువల్ల ఆ దేవున్ని మనమెరిగి ఆయన వారంగా, ఆయనకిష్టులుగా జీవిస్తేచాలు. మనమున్నంత వరకు ఆయన కృపతో క్షేమాభివృద్ధి నొందుతూ 'హ్యాపీ'గా ఉండగలం. మరణించినా పరలోకంలో ఆయనతో 'హ్యాపీ'గానే ఉంటామన్నది బైబిలు భరోసా! మనందరం అట్టి 'హ్యాపీ'నే పొందాలి. 'హ్యాపీ'నే మనలో ఇతరులు చూడాలి. మనం వారికీ అది పొందేట్లు దేవుని గూర్చి తెలియజేయాలి. దేవుడు మనల్ని అందుకే నియమించారన్నది గుర్తించుట ఎంతో ఆశీర్వాదకరం!

***ఈ ఆర్టికల్ బిషప్ ఎం.ఎ.పాల్ (విశాఖ) గారు వారింట్లో సేవకులతో మాట్లాడుతూ చెప్పిన వాటికి అక్షర రూపమే.***

# దేవుని ప్రేమ మనలో...?!




దేవుని అనగా వాక్యాన్ని ప్రేమించి ఆచరణలో చూపగలిగిన ప్రతి కుటుంబమూ దైవాశీర్వాదాలకు పాత్రమౌతుంది. అట్టి వారు యేసుని గూర్చి సువార్త ప్రకటించినా ఇతరులూ వింటారు. అందుక్కారణం వారి కుటుంబస్థుల జీవనమే. అట్టి కుటుంబాలే దేవుని కుటుంబాలు. దేవుని పేరట డబ్బులు దండుకొంటూ, విలాసాలు వెలగబెడుతూ, కుటుంబసాక్ష్యం లేకుండా జీవిస్తూ యేసుని గూర్చి చెబితే ఎవరు వింటారు. మరింకెవరు నమ్ముతారు? క్రైస్తవ కుటుంబమనిపించుకొంటూ మంచి సాక్ష్యం లేని వారున్న ప్రాంతంలో యేసుని ఎవరూ అంగీకరించరు. అందుక్కారణం ఆ కుటుంబమే. దేవుని ఇతరులు అంగీకరించుటకు ఆటంకంగా కన్పించే ప్రతి కుటుంబము క్రైస్తవ కుటుంబమవదు. అట్టి కుటుంబాలు లోకాన్ని, దాని ఆశలను ప్రేమించి, లోకాధికృతలకై ప్రాకులాడే కుటుంబంగా పేరెన్నికగంటుంది. తద్వారా ఆ కుటుంబం సాతాను కుటుంబంగా మారుతుంది. సాతాను అప్పటికి 'ఓహో' అన్పించేట్లు అట్టి కుటుంబాలను లోకానికి చూపుతాడు. తుదకు మరణానికి అప్పగించి నాశనం చేస్తాడు. ఇలా నాశనమైన ఎన్నో క్రైస్తవ కుటుంబాలను ఇప్పటికే చూచాము. చాలామంది క్రైస్తవులు మొదట దేవుని వలన జీవిస్తారు. రానురాను సాతాను వలలో పడి'పోతారు'. నాశనమై'పోతారు'.

లోకాశలలో పడిన వారిలో ప్రేమన్నది అంతకంతకు తగ్గిపోతుంది. దైవాసక్తి గలవారిలో ప్రేమన్నది దినదినం ప్రవర్ధమానమౌతుంది. క్రమక్రమంగా లోకంలో వర్ధిల్లజేస్తుంది. పరలోకానికి పాత్రులను చేస్తుంది. ప్రేమ మనలో నిండుతున్నకొలదీ పొరుగువారిని ప్రేమించేట్లు చేస్తుంది. పొరుగువారిని ప్రేమించు ప్రతి వారూ రోజులు గడుస్తున్న కొలదీ సమాజంలో మంచి వారుగా గుర్తించబడతారు,ఘనపరచబడతారు,వేనోళ్ల కొనియాడబడతారు. అందెట్టి సందేహము వలదు. అందుకు నిదర్శనంగా ఉన్న యేసుక్రీస్తు జీవన విధానమే మనకు మాదిరి. ఆయన చూపిన మాదిరిని ఆయన శిష్యులు అనుసరించారు. వారందరూ దేవుని దయ మనుష్యుల దయ పొందారు. బైబిలు ద్వారా నిరంతరం వారిపేర్లు ప్రకటించబడుతూనే ఉన్నాయి.

యేసు ప్రేమను ఏమని వర్ణింపగలం? అందరి కోసం ప్రాణం పెట్టిన ప్రేమ. దేవుని ఔన్నత్యాన్ని లోకానికి తెలుపుటలో అలుపెరుగని ప్రేమ. దేవునికి ఆలయంగా తన శరీరాన్నే నిలుపుకున్న ప్రేమ. ప్రతిచోటా, ప్రతి విషయంలోనూ యేసుక్రీస్తు తనతండ్రి, మనతండ్రియైన దేవుని మహిమ పరుస్తూనే సాగినట్లు బైబిలు సాక్ష్యమిస్తుంది. యేసుక్రీస్తు లోకాన్ని ప్రేమించి, తన ప్రాణం పణంగా పెట్టి మనందరికి రక్షణ కల్గించారు. లోకస్థులచే 'శకపురుషునిగా' గుర్తించబడి గౌరవించబడుతున్నారు. అద్వితీయ గౌరవమే 'శకపురుషుడు'. ఇంకొకరికి ఇచ్చేందుకు అవకాశమే లేని ఒకే ఒక గొప్ప గుర్తింపు 'శకపురుషుడు'. అది తన వలె పొరుగువారిని ప్రేమించిన యేసుకే దక్కింది. ఇప్పుడాలోచించండి, క్రైస్తవ కుటుంబంగానే గుర్తించబడాలనుకుంటున్నారా? అయితే మిమ్మల్ని మీరెంతగా ప్రేమించుకుంటున్నారో మీ పొరుగు వారిని అంతగా ప్రేమించండి. కొందరైతే తమ ఇంట్లో, ఆఫీసుల్లో పని చేస్తున్న వారినే సరిగ్గా ప్రేమించరు. వారు సెలవు పెడితే జీతం తగ్గించేస్తారు. ఇది భాధాకరం. కనీసం పని చేయుటకు వస్తున్న వారినైనా ప్రేమించుట అలవాటు చేసుకొంటే చాలు. ఆ ప్రేమ విస్తరిస్తూ అనేకులకు సహకరిస్తూ ఆదరణకరంగా ఉండేందుకు పురిగొల్పుతుంది. తద్వారా ఆ కుటుంబం ఓ గొప్ప క్రైస్తవ కుటుంబంగా లోకస్థులచే గుర్తించబడుతుంది.. గౌరవించబడుతుంది. దేవుడు మన నుంచి కోరేదదే. అప్పుడే మన ద్వారా దేవునికి మహిమ. క్రైస్తవ కుటుంబాలన్నీ ఇతరులు దేవుని నమ్మేందుకు ఆటంకంగా ఉండరాదని ఆశిస్తూ..



బ్రదర్ వై. ధనరాజు
(ఎడిటర్ చిన్న కుమారుడు)


**దేవుని గూర్చి బైబిలు ద్వారా కొత్త కొత్త విషయాలు మీకు తెలుస్తున్నాయా? మీకు వ్రాయాలనుందా? వ్రాయలేక పోతున్నారా? అయితే ఆ తలంపులను, సంగతులను మాకు క్లుప్తంగా వ్రాయండి. దాన్ని మేము విస్తరించి ఓ శీర్షికగా మీ పేరు, ఫోటోతోనే ఉచితంగా ప్రచురిస్తాం. 'క్రైస్తవనాడు' పాఠకులైన మీ కోసం ఇస్తున్న సదవకాశమిది. రండి! మీరూ రచయితలై దేవుని మరింతగా మహిమపర్చండి. పై శీర్షిక అలానే వ్రాయబడింది.**


# యువత దేవునికి పనివారా? లేక బోధకులకా?



నేడు అనేకమంది బోధకుల దగ్గర యువత చాలామంది కన్పడుతూనే ఉంటారు. వారిలో అందరూ వాక్యాన్ని బోధించేవారనుకునేరు.. కానేకాదు. వారి బోధకులు చెప్పే పనులను చేయుటకు నియమింపబడినవారు. అలాగనిచెప్పి వారు నెల జీతాలకు నియమింపబడినవారూ కాదు. 'ఫ్రీ'గా పనిచేయుటకే వస్తారు. ఫ్రీగా ఎందుకు పనిచేస్తున్నారని అనుకుంటున్నారా? ఆ యువతంతా దేవుని సేవ చెద్దామని దగ్గరలోనున్న బోధకుల చెంతకొస్తారు. ఆ బోధకుడేమో ఇదే దేవుని పనంటూ నానా చాకిరీలన్నీ చేయిస్తాడు. అటువంటివారిలో కొంతమందికి ఏదో ఇవ్వాలిగదాయని ఆ బోధకుడు నామమాత్ర జీతాలను ఇస్తాడు. పోస్టర్లు అంటించిన దగ్గరనుండి ప్రతీవిధమైన పనులన్నీ చేయిస్తాడు. ఆ యువత కూడా ఆలోచన చేయక ఆ బోధకుడు చెప్పిన పనులన్నీ చేస్తారు. అదే దేవుని సేవని భ్రమలో నిర్వీర్యంగా గడిపేస్తుంటారు. పోనీ ఆ యువతేమైనా చదువురానివారా అని ఆలోచిస్తే పొరబడినట్లే. వారిలో నూటికి తొంబైశాతం చదువుకున్నవారే. అందులో కొంతమంది ఎంసిఎ, ఎంబిఏ లాంటి ఉన్నత విద్యలను అభ్యసించినవారూ ఉంటారు. వీరిలో కొందరు ఆ బోధకునితో మమేకమై తిరుగుతూ అంతటివాడికి మేమెంతో సన్నిహితులమన్న ధర్పం మిగతావారి దగ్గర ఒలకబోస్తుంటారు. దేవుని కోసం ఎంతో ఉన్నతమైన సేవచేయాల్సిన యువతను అనేకమంది బోధకులు పెడద్రోవన నడిపించి వారికే సేవచేయించుకొనే విధంగా తయారుచేసుకుంటున్నారు. ఈ జాఢ్యం క్రైస్తవుల్లోనే కాదుగాని అన్నిటా ఉంది. సమాజాన్ని బాగుచేయాల్సిన యువతే ఇటువంటి స్వార్ధపరుల చేతిలో జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. ఇది వారు ఎంత త్వరగా గ్రహించి మేల్కొంటే వారికంత మంచిదంటున్నారు వాక్యమెరిగినవారు. దేవుని సేవంటూ సేవకులకుసేవ చేస్తున్న యువత ఇకనైనా అటువంటి మోసాలకు లోనుకాకుండా అనేకులలో చైతన్యం తేవాలని కోరుకుంటున్నవారూ ఉన్నారు. దేవుడు మనుషులను స్వతంత్రులనుగా చేసారంటే.. దానర్ధం సేవకుని దగ్గర పనివారిగా వెట్టిచాకిరి చేయమని కాదు. ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని ఆలోచించాలి. ఒకవేళ ఆలోచించే గుణాన్నే సమాధి చేసేసుకుంటే అటువంటివారు దేవునికి అక్కర్లేదు. జాగ్రత్త సుమా!

*- ప్రేమతో బ్రదర్ వై.ఎల్. రవిరాజు*



**విశాఖలో...**

# ట్రినిటీ లూథరన్ చర్చ్‌లో క్రిస్మస్ ఈవ్

***విశాఖపట్నం :*** విశాఖలో ప్రముఖ చర్చైన ట్రినిటీ లూథరన్ చర్చ్ క్రిస్మస్ ఆరాధన జరిపారు. ఈ కార్యక్రమానికి ఛైర్మన్‌గా వి.బాస్కర్ రావు ఆహ్వానించబడ్డారు. ముఖ్య ప్రసంగం రెవ.డా. జి.డి.వి ప్రసాద్ చేసారు. సంఘ కాపర్లు, పెద్దలు వేదికనలంకరించారు.. శుభాకాంక్షలు అందించారు.

## The Great Visionary



Late **Rev. Dr. M. Peterson Luke**
M.S.,M.T.,Ph.D. (USA)
**DOB : 22-10-1943 DOD : 13-1-1992**

In the year 1988, it was a humble beginning for Late. Rev. Dr. M. Peterson Luke, Founder and Mrs. M. Vijaya Luke, Co- Founder in establishing St. Luke's School of Nursing & MPHW (F) Training Center. Dr. Luke strongly believed that humanitarian service and altruistic mission that he envisage in his mind cannot be done singlehandedly which led him to establish Nursing institutions. It was also his desire to provide assistance to women from the economically backward sections of the society. Dr. Luke was a simple and humble man who had lived and worked for the sick and suffering.

St. Luke's Minority Educational Society based at Visakhapatnam was formed in the year 1991 as a non-profitable service organization founded by Late Rev. Dr. M. Peterson Luke, in response to his high calling, was totally committed to the service of humanity, especially for the poor, sick and the suffering.

The society undertakes welfare activities for the downtroden through vocational training, health awareness and nutritional camps, mother and Child health care, family welfare and medical camps.

Being a nursing institution, the society which is an epitome of excellence, where moral standards of behavior and conduct are nurtured - the learning becomes a wholesome experience through formal and informal interactive teaching in the classroom, clinical observations and self-learning so as to adapt to the changing demands of nursing profession, leadership qualities and decision making as and when required. The Society is mainly concentrating to instill in its students, the desire and dedication to serve the marginalised and the underprivileged in every possible way. The Luke's management shows keen interest in supporting its students in placement activities and maintains a life-long commitment in providing them a bright future.

Awards: In recognition of his services to the society in general and the nursing profession in particular, he was honored with many awards. Noted among them are the 'Vijayasree' (Hyderabad), 'Rajiv Ratna' (New Delhi), and 'Glory of India Gold Medal' (USA).

God has been so gracious : He proved time and again that He is a prayer answering God. We once again thank our Lord and Savior Jesus Christ for helping us to starts St. Luke's College of Nursing in 2004. Yes, that was the dream of Late Rev. Dr. M. Peterson Luke. His inspiration and commitment in giving quality nursing education became the driving force for all of us to start the new college. In 2006, we also started Smt. Vijaya Luke College of Nursing (co-education) and in Feb 2009 we were allotted a piece of Govt. land to house the existing nursing institutions and also to build a Church, 300 Bedded Hospital, Paramedical Colleges, English Medium School, College of Music and Audio Engineering and Staff Quarters in the near future .

God used Sri. Y.S. Ananda Reddy and his wife Smt. Dr. Y. Suseela Reddy and the Chief Minister Late. Dr. Y. S. Rajsekhara Reddy to be a channel of blessing to our institutions. God's mighty hand was upon every move we made and His seal of approval was there for us to clearly see in everything we did.

**దార్శనికులు రెవ.డా. ఎం. పీటర్సన్ లూక్స్**

# జ్ఞాపకార్థ కూటమి




ఇప్పుడు ఆయన లేకున్నా... రెవ.డా.ఎం. పీటర్సన్ లూక్ దర్శనం 25 ఏండ్లు నిర్విరామంగా సాగింది.. సాగుతోంది!

ఆయనీలోకాన్ని వీడి 21సంవత్సరాలు గతించినా ఆయన దర్శన నెరవేర్పు అనేకులకు మాదిరిగా కన్పడేట్లు ఆయన జ్ఞాపకార్థ కూటమిని వారి కుమారులు బ్రదర్ ప్రీతం లూక్, బ్రదర్ ఆశీర్వాద్ లూక్ లు 'ప్రామిస్డ్ ల్యాండ్'లో జరిపారు. ఈ కూటమిలో 'జీసస్ కాల్స్' చెన్నై బ్రదర్ ప్రభాకర్ డేవిడ్ ముఖ్య ప్రసంగీకులుగా వచ్చారు. రెవ. ఎం. పాల్ రత్నం మాట్లాడుతూ రెవ.డా. ఎం. పీటర్సన్ లూక్‌తో తమకున్న అనుభవాలను తెలిపారు. రెవ.డా. ఎం. పీటర్సన్ లూక్ నాడు నర్సింగ్ స్కూల్ స్థాపనతోబాటే అందుకు అనుబంధంగా ప్రార్థనలు జరిపేందుకు 'నర్సెస్ చాపెల్'ను ఆయన ప్రారంభించారు. ఆ దర్శనాన్ని వారి కుమారులు మరింత ముందుకు తీసుకెళ్లారు. నేడు సెయింట్ లూక్స్ స్కూల్, కాలేజ్ ఆఫ్ నర్సింగ్‌గా అది విస్తరించబడింది. నర్సింగ్ కాలేజీ చరిత్రలోనే ప్రత్యేకతను సంతరించుకుంది. సువిశాల, ఆహ్లాదకర స్థలం 'ప్రామిస్డ్ ల్యాండ్'లో నిర్మాణాలు గావించబడుతున్నాయి. అందు ముందుగా దైవారాధనకు ఓ మందిర నిర్మాణం జరిగింది. రెవ.డా. పీటర్సన్ లూక్ నాడు 'చాపెల్'గా ప్రారంభించిన ఆరాధన నేడు 'డా. లూక్స్ మెమోరియల్ చర్చి' రూపాన 'ప్రామిస్డ్‌ల్యాండ్'లో కన్పడుతుంది. 'ప్రామిస్డ్ ల్యాండ్'లో 'డా. లూక్స్ మెమోరియల్ చర్చి' ఆ చుట్టు ప్రక్కన గల కాలేజీ విద్యార్థులకేగాక ఆ పరిసర ప్రాంతీయులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఇప్పటికే అక్కడి వారు, విశాఖ ప్రాంత కాపర్లు సాక్ష్యమిస్తున్నారు.'ప్రామిస్డ్ ల్యాండ్' 'డా. లూక్స్ మెమోరియల్ చర్చి' నిర్మాణానికి రెవ.ఎం.పాల్ రత్నం, శ్రీమతి శాంతి రత్నం దంపతులు పూర్తి సహకారమందించారు.



బ్రదర్ ప్రభాకర్ డేవిడ్




## రెవ.డా. ఎం. పీటర్సన్ లూక్ సేవా పరిచర్యల చిత్రమాలికలు....

సహధర్మచారిణి విజయ లూక్ తో...



ప్రభుని సువార్త పరిచర్యలో...




సంఘారాధనలో...



రచన, స్వరకర్తగా సంగీతారాధనలో...



ఉపాధ్యాయునిగా...




సేవా పరిచర్యలకు వరించిన అవార్డులు : గ్లోరీ ఆఫ్ ఇండియా గోల్డ్ మెడల్ (యుఎస్ఎ), రాజీవ్ రత్న (న్యూ ఢిల్లీ), విజయశ్రీ (హైద్రాబాద్)







పరిపాలనాదక్షునిగా...



◆ మనందరం దేవుని సమృద్ధిలో జీవించాలి. ఎందుకంటే అందరికీ ఆశీర్వాదకరంగా ఉండేందుకు.

◆ వాక్యంలో ఉన్న సత్యాన్ని గ్రహిస్తే... అయస్కాంతం ఇనుమును ఆకర్షించినట్లు నీవు ఆశీర్వాదాలన్నీ ఆకర్షించగలవు.

◆ నా సమృద్ధికి కారణం ఉద్యోగం, కార్పోరేషన్ ఏదీ కాదు.నా సమృద్ధికి కారణం దేవుడే అని గ్రహించాలి. - డా. సామ్యూల్ ఆర్. పట్టా, హైద్రాబాద్




### కల్వరి టెంపుల్ ప్రారంభం!

డా. పి. సతీష్ కుమార్ నిర్మాణ సారధ్యంలో కల్వరి టెంపుల్ అనుకున్న సమయానికే ప్రారంభించారని తెలుస్తోంది. పదెకరాల స్థలంలో నిర్మించబడిన 'కల్వరి టెంపుల్' జంట నగరవాసులకే గాక రాష్ట్ర వ్యాప్తంగా కాపర్లలో, విశ్వాసులలో అనేక చర్చలకు తెర లేపింది. (మరిన్ని వివరాలు తదుపరి 'క్రైస్తవనాడు'ల్లో...)



◆ దేవునిని ప్రేమతో వెదకండి. గౌరవించి వెదకండి. రూపాయి పోతే మనం ఒకలా వెదుకుతాం. అదే వెయ్యి రూపాయలు పోతే ఎంతలా వెదకుతామో మనకు తెలుసు. మరి దేవుని ఇంకెంతలా వెదకాలో ఆలోచించండి. - బ్రదర్ రత్నకుమార్, గుంటూరు



కొండ'గాలి' తిరగలేదు.. 'జనులు' తిరిగారు.. అందుక్కారణం...?

'విశ్వవ్యాప్తంగా ఆలోచించు.. స్థానికంగా పనిచేయు' అనే నినాదంతో సామాజిక అభివృద్ధిలో పాలుపంచుకొనే

# 'అప్‌హోల్డ్' స్వచ్ఛంద సేవా సంస్థ!

**శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలేగాక ఒడిశా రాష్ట్రంలోను ఎన్నో విధాలుగా ఆపన్నులను ఆదుకుంటోంది సంస్థ!**



పాస్టర్ అంజూరి ఫిలిప్ తిమోతీ, లిడియా తిమోతి దంపతులు

2002 సంవత్సరంలో పాస్టర్ అంజూరి ఫిలిప్ తిమోతి 'అప్‌హోల్డ్' పేరట స్వచ్ఛంద సేవా సంస్థను శ్రీకాకుళంలో ప్రారంభించారు. కొండజాతి ప్రజల్లో చైతన్యానికై కృషిచేస్తూ వారికి అన్ని విధాలా సహకరించి భరోసానివ్వాలనుకున్నారు. అందుకు తన వంతుగా సేవ చేస్తూ ముందుకు సాగారు.. మరెందరో మేమూ ఉన్నామంటూ కదిలారు. అంతే! మరిక వెనుదిరిగి చూడలేదాయాన. అదిప్పటికి పది వసంతాల మైలురాయిని దాటింది. పాస్టర్ అంజూరి తిమోతి, లిడియా తిమోతిల ఆధ్వర్యంలో 'అప్‌హోల్డ్' స్వచ్ఛంద సేవా సంస్థ ఆపన్నులకో ఆదరణ!

'అప్‌హోల్డ్' పేరుకు తగినట్లే ఆయా ప్రాంతాల్లో ఎన్నో కుటుంబాల్లో వెలుగులు నింపింది.. నింపేందుకే ముందుకు సాగుతోంది. మధ్యలో ఎన్నో విపత్కర పరిస్థితులు, వ్యతిరేక ప్రచారాలు. అపనిందలు. అయినా వాటన్నిటినీ ఎదుర్కొని ముందుకు సాగుతున్న వైనం ఆశ్చర్యమే! అందుకు దంపతులైన అంజూరి ఫిలిప్ తిమోతీ లిడియా తిమోతీల ప్రార్థన, సువార్తా పరిచర్యే కారణమంటారు వారిని ఎరిగినవారు. 200 మందికి పైబడి ఆయా ప్రాంతాల్లో చురుకైన కార్యకర్తలు వెరసి సేవకులు సంస్థ ఆశయాలను నెరవేర్చుటకు అహర్నిశలు శ్రమిస్తున్నారు.. పరిచర్యకోసం ప్రార్థిస్తున్నారు. రాబోవు రోజుల్లోను వారి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించబడాలని సంస్థలోనున్నవారేగాక లబ్ధి పొందిన, పొందుతున్నవారు ప్రార్థిస్తామంటూ సాక్ష్యమిస్తుంటారు.

**సహకారులకు ఆహ్వానం! :** శ్రీకాకుళం, విజయనగరం, విశాఖజిల్లాల్లోని మారుమూల గ్రామాలను దత్తత తీసుకొని సుమారు 200మందికి పైబడిన వాలంటీర్లద్వారా సామాజిక కార్యక్రమాలను చేపడుతున్న ఈ పరిచర్యలో మీరు పాలిభాగస్తులు అగుటకు **9440370558** ఫోన్ నెంబర్‌ను సంప్రదించగలరు.

**'అప్‌హోల్డ్' స్వచ్ఛంద సేవా సంస్థ పరిచర్యల్లో కొన్ని....**



**చిల్డ్రన్ హోమ్ :** అనాధలైన పిల్లలు వీధిన పడకుండా వారికి చదువు, పోషకాహారం, వసతి కల్పిస్తూ వారిని భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఇప్పటికే 4 చిల్డ్రన్ హోమ్ ప్రారంభించారు. అవి ● ఎలీమ్ చిల్డ్రన్ హోమ్, శ్రీకాకుళం ● షారోన్ బాల వికాస్ (191 మంది పిల్లలతో డేకేర్ సెంటర్), శ్రీకాకుళం ● మెర్సీ చిల్డ్రన్ హోమ్, పాడేరు ● ఎలీమ్ చిల్డ్రన్ హోమ్, ఒడిశా. ● HIV బాధిత పిల్లల కొరకు విక్టరీ హోమ్, శ్రీకాకుళం **....ఆదరించబడుతున్న పిల్లల సంఖ్య - 274**



**బేతని హాస్పిటల్ :** గిరిజన, పల్లపు ప్రాంతాలలోని గ్రామీణ ప్రజలు నాటు వైద్యం వంటి పాతవిధానాలను విడిచిపెట్టి, మెరుగైన వైద్య సదుపాయాలు పొందాలనే ఉద్దేశ్యంతో 2002వ సంవత్సరంలో సీతంపేట మండలం, కె.గుమ్మడ గ్రామంలో ఫిలిప్ తిమోతి గారి తండ్రి నారాయణపాల్ గారి ద్వారా ఈ హాస్పిటల్స్‌ను ప్రారంభించారు.

● అధునాతన లేబరేటరీ కలిగిన 15 పడకల ఆసుపత్రి ● హాస్పిటల్ ద్వారా గ్రామాలలో ఉచిత మెడికల్ క్యాంపుల నిర్వహణ ●ఎంతోమంది గిరిజన ప్రజలు QBC టెస్టు ద్వారా మలేరియాకై చికిత్స పొంది, నయం చేయబడుతున్నారు. ●కంటి విభాగం ద్వారా నెలకు 50-60 మంది ఉచిత క్యాటరాక్ట్ ఆపరేషన్ చేయించుకుంటున్నారు. ●భవిష్యత్తులో డెంటల్ మరియు గైనిక్ విభాగాలకై యోచన.



**గొర్రెల పంపిణీ :** సీతంపేట మండలంలోని పేద విధవరాళ్లకు చేయూతనివ్వాలనే ఉద్దేశ్యంతో సంస్థ ద్వారా గత అక్టోబర్ నెలలో 13 మంది విధవరాండ్రకు గొర్రెల పంపిణీ జరిగింది. వారు గిరిజనులు కావున గొర్రెలను సులువుగా పెంచి, వాటిని అభివృద్ధి చేసి, తద్వారా కుటుంబానికి కొంత ఆర్థిక లబ్ధి పొందగలరని ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది.

**కమ్యూనిటీ హాల్ నిర్మాణాలు :** శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలలోని మారుమూల గ్రామాలలో మరియు శ్రీకాకుళం, నరసన్న పేట వంటి పట్టణాలలో ప్రజల ప్రయోజనం నిమిత్తమై, వారి అభ్యర్థన మేరకు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం చేసి, అప్పగించడం జరిగింది.




**అవగాహన సదస్సుల ఏర్పాటు :** ● Hiv/ Aids అవగాహన సదస్సులు ● Hiv/ Aids బాధితులకు పోషకాహార అవగాహన మరియు పంపిణీ ● పిల్లలకు సామాజికావగాహన సదస్సులు. ● తల్లిదండ్రులకు కుటుంబ అవగాహన (మత్తుపానీయాలు, అల్కహాలు, పొగాకు) నివారణ, ఆదాయాభివృద్ధికై సదస్సులు. ●నిరుద్యోగులకు వృత్తి నైపుణ్య అవగాహన మరియు శిక్షణ మొ॥నవి.

**లెప్రసీ వ్యాధిగ్రస్థుల మధ్య సేవా కార్యక్రమాలు :** లెప్రసీ వ్యాధి ద్వారా అంగవైకల్యమునకులోనై, ఆర్థిక ఇబ్బందులతో యాచకవృత్తిని ఆశ్రయిస్తున్న ప్రజలకు అప్‌హోల్డ్ సంస్థ 2004 నుండి సేవా కార్యక్రమాలు ప్రారంభించింది. ●సంస్థ ద్వారా కరెంటు బిల్లుల కొరకు ఆర్థిక సహాయం ●శ్రీకాకుళం, నరసన్నపేట పట్టణాలలోని లెప్రసీ కాలనీలలో కమ్యూనిటీ హాళ్లు నిర్మించి, ఇవ్వడం జరిగింది. ● వారి పిల్లలకోసం నాణ్యమైన విద్య.



**కుట్టు & ఎంబ్రాయిడరీ శిక్షణా కేంద్రం :** ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలలోని స్త్రీలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ఇచ్చి, స్త్రీలు తనవంతు ఆదాయం సంపాదించి కుటుంబానికి తోడ్పడాలనే ఉద్దేశ్యంతో శ్రీకాకుళం పట్టణంలోని మురికివాడ అయిన దమ్మలవీధిలో ఈ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది.



● ఈ శిక్షణా కేంద్రం ఏర్పాటు 2010 జూన్‌లో ●ఇప్పటికే 3 బ్యాచ్‌లు పూర్తి ●శిక్షణ పొందిన వారు 47 మంది ●ప్రస్తుతం కొనసాగుతున్న 4వ బ్యాచ్‌లో శిక్షణ పొందుతున్న వారు 10 మంది ●శిక్షణ పూర్తి చేసుకున్న వారికి వడ్డీలేని రుణం ద్వారా కుట్టుమిషన్ పంపిణీ.

**బోర్‌వెల్స్ (చేతిపంపులు) :** నీటి ఎద్దడి ఉన్న గ్రామాలను గుర్తించి, ఆయా గ్రామాలలో చేతి పంపులను ఏర్పాటుచేసి, ప్రజలకు త్రాగునీరును అందించాలనే ఉద్దేశ్యంతో ప్రారంభమైన సేవా కార్యక్రమం ఇది. 2007 సం॥ నుండి ఇప్పటి వరకు సుమారు 43 చేతి పంపులను గిరిజన, పల్లపు ప్రాంత గ్రామాలలో ఏర్పాటుచేసి, ప్రజల త్రాగునీటి అవసరాలు తీర్చుటలో సంస్థ కృషి చేస్తోంది.



*Advt.*



పాఠకులకు, ప్రకటనకర్తలకు, సహకారులకు, హితులకు, సన్నిహితులకు, శ్రేయోభిలాషులకు, స్నేహితులకు

## క్రీస్తు శకం 2013 నూతన సంవత్సర శుభాకాంక్షలు

మనుమలు స్వర్ణరాజ్‌పాల్, ప్రభురాజ్‌పాల్ లతో 'క్రైస్తవనాడు' ఎడిటర్ బ్రదర్ వై.కనకరాజు సిస్టర్ మంగమ్మ దంపతులు, సిస్టర్ శివలక్ష్మి బ్రదర్ ప్రేమ్ కుమార్ దంపతులు (ఎడిటర్ కుమార్తె, అల్లుడు), బ్రదర్ ధనరాజు (ఎడిటర్ చిన్నకుమారుడు) మరియు బ్రదర్ వై.ఎల్. రవిరాజు సిస్టర్ హర్షిత దంపతులు (ఎడిటర్ పెద్దకుమారుడు, కోడలు).

- 'క్రైస్తవనాడు' ఫ్యామిలి



*Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, #16-461, J.B. Nagar, Sector -5, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh.*
*Ph : 9490266640,9346960601. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Amaravathi Hotel Lane, Dabagardens, Visakhapatnam - 20*